

నేటి దినపత్రిక
సూర్య
ఉత్తరాంధ్ర
www.suryaa.com
గురువారం
19-9-2024
పేజీలు 6
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం

నేటి నుంచి జాతీయ స్థాయి దివ్య కళా మేళా

- విశాఖ వేదికగా ప్రారంభించనున్న కేంద్ర మంత్రి, రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్
- ఎన్.డి.ఎఫ్.డి.సి. జాయింట్ సెక్రటరీ నవీన్ షాతో కలిసి వివరాలు వెల్లడించిన జిల్లా కలెక్టర్

విశాఖపట్టణం, సెప్టెంబర్ 18, మేజర్న్యూస్:

దివ్యాంగులు, దివ్యాంగ కళాకారులు రూపొందించిన, తయారు చేసిన వివిధ రకాల ఉత్పత్తుల ప్రదర్శన నిమిత్తం ఏర్పాటు చేస్తున్న జాతీయ స్థాయి దివ్య కళా మేళా విశాఖ వేదికగా 11 రోజుల పాటు జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. ఏయూ హైస్కూల్ సమీపంలోని మెరైన్ గ్రౌండ్లో దేశ వ్యాప్తంగా వచ్చే కళాకారులు తయారు చేసిన ఉత్పత్తుల ప్రదర్శన ఉంటుందని చెప్పారు. ఈ క్రమంలో 100 స్టాళ్లు ఏర్పాటు చేశామని, రాష్ట్రం నుంచి 10 స్టాళ్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ నెల 19 నుంచి 29వ తేదీ వరకు కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ పరిధిలోని దివ్యాంగజన్ సాధికారత విభాగం, రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం సంయుక్త ఆధ్వర్యంలో జరిగే దివ్య కళా మేళా కార్యక్రమ వివరాలను కేంద్ర దివ్యాంగ సాధికారత విభాగం జాయింట్ సెక్రటరీ నవీన్ షాతో కలిసి బుధవారం సాయంత్రం కలెక్టరేట్ వీసీ హాలులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జిల్లా కలెక్టర్ వెల్లడించారు. దివ్యాంగులను, దివ్యాంగ కళాకారులను ప్రోత్సహించే కమ్రంలో ఈ జాతీయ స్థాయి మేళాను నిర్వహిస్తున్నామని, విశాఖ ప్రజలందరూ ఆదరించి, దివ్యాంగులకు మద్దతుగా నిలవాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఇప్పటి వరకు దేశంలో 18 రాష్ట్రాల్లో ఇలాంటి మేళాలు నిర్వహించారని, తొలి సారిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నిర్వహిస్తున్నారని తెలిపారు. విశాఖ పట్టణంలోని ఏయూ మెరైన్ మైదానంలో గురువారం నుంచి ప్రారంభమయ్యే మేళాలో సుమారు 100 స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నామని, 20 రాష్ట్రాల నుంచి కళాకారులు వచ్చి ఉత్పత్తులను ప్రదర్శనలో ఉంచుతారని వివరించారు. ప్రతి రోజూ ఉదయం 9.00 నుంచి రాత్రి 8.00 గంటల వరకు ప్రదర్శన ఉంటుందని స్పష్టం చేశారు. సాయంత్రం ముగింపు సమయంలో సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని చెప్పారు. మేళాలో భాగంగా ఈ నెల 26వ తేదీన జాబ్ మేళా కూడా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ అవకాశాన్ని దివ్యాంగులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జాతీయ స్థాయి విద్య కళా మేళా గురువారం సాయంత్రం కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ మంత్రి వీరేంద్ర కుమార్, రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా ప్రారంభకానుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని యువత, మహిళలు, ఇతర పౌరులు మేళాలో పాల్గొని విజయవంతం చేయాలని, దివ్యాంగులకు మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా విభిన్న ప్రతిభావంతుల శాఖ ఏడీ మాధవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

అక్రమ రవాణా నియంత్రణకు విస్తృత తనిఖీలు

అనకాపల్లి, సెప్టెంబర్ 18, మేజర్న్యూస్

గంజాయి ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణాను అరికట్టేందుకు జిల్లా ఎస్పీ ఎం.దీపిక పాటిల్ ఆదేశాల మేరకు పోలీస్ జాగీలాలు ద్వారా అనకాపల్లి, నర్సీపట్నం తదితర ప్రదేశాలలో ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ, ప్రైవేట్ పార్సిల్ సర్వీస్‌లు వద్ద గంజాయి, ఇతర మత్తు పదార్థాలను వాసనను గ్రహించి పసికట్టే పోలీస్ జాగీలాలు ద్వారా పటిష్ట తనిఖీలు బుధవారం నిర్వహించిన జిల్లా పోలీసులు. అంతేకాకుండా రైల్వే స్టేషన్, బస్ స్టేషన్ నందు చెక్ పోస్ట్ ల వద్ద ఇతర రవాణా మార్గాల ద్వారా జరిగే గంజాయి అక్రమ రవాణాను అరికట్టేందుకు వాహన తనిఖీలు విస్తృతంగా నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు. యువత అక్రమ సంపాదనకు ఆశపడి భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని, గంజాయిని సేవించేవారు మానసికంగా శారీరకంగా దుష్పరిణామాలకు గురవుతున్నారని, దాని కారణంగా సమాజంలో వారికి, వారి కుటుంబ సభ్యులకు తలవంపులు తెస్తుందని, మత్తులో నేరాలకు పాల్పడే అవకాశం ఉంటుందని అన్నారు. గంజాయి కేసుల్లో పట్టుబడితే వారికి 10 నుండి 20 సంవత్సరాల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉందని, వారి కుటుంబాలు విచ్ఛిన్న మవుతాయిన్నారు. యువత ముఖ్యంగా విద్యార్థులు ఇటువంటి మత్తు పదార్థాల జోలికి వెళ్లకుండా కష్టపడి చదువుకోవడం, క్రీడలలో కెరీర్ నిర్మించుకుని ఉద్యోగం సంపాదించి మిగతా 2లో

యార్లగడ్డను కలసిన హీరో అక్కినేని నాగార్జున

విశాఖపట్నం, సెప్టెంబర్ 18, మేజర్న్యూస్

గత కొద్ది రోజులుగా విశాఖలో సినిమా షూటింగ్‌లో ఉన్న ప్రముఖ హీరో అక్కినేని నాగార్జున పద్మభూషణ్ డాక్టర్ యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్‌ను మర్యాద పూర్వకంగా బుధవారం ఆయన నివాసంలో కలిశారు . ఈ సందర్భంగా అక్కినేని నాగార్జున మాట్లాడుతూ గుడివాడలో నాన్న అక్కినేని నాగేశ్వరావు కట్టించిన కాలేజీలో చదివి ఉన్నతస్థాయికి చేరిన వైఎల్పీ మా కుటుంబానికి ఎంతో సహాయం చెయ్యటం, మా కుటుంబ సభ్యులలో ఒకరిగా ఉండటం వలన అయనపై అభిమానంతో కలవటానికి వచ్చానని చెప్పారు. అక్కినేని నాగార్జునను కలసిన వారిలో పద్మశ్రీ కూటికుప్పల సూర్యారావు, ఆచార్య బాలమోహనదాసు, పైడా కృష్ణప్రసాద్, నాగార్జున యూనివార్సిటీ మాజీ ఉపకులపతి ముత్యాలనాయుడు ఉన్నారు.

భోగాపురం ఇక అల్లూరి సీతారామరాజు
అంతర్జాతీయ విమానాశ్రయం

విమానాశ్రయం పేరు మార్పుకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం -మన్యం వీరుడికి దక్కిన గౌరవం -హర్షం వ్యక్తం చేసిన కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు

శ్రీకాకుళం, సెప్టెంబర్ 18, మేజర్న్యూస్

ఉత్తరాంధ్ర ప్రాంతంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ పేరు మార్పునకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదముద్ర వేసింది. స్వాతంత్ర సమరయోధులు మన్యం వీరుడు శ్రీ అల్లూరి సీతారామరాజు పేరు మీద భోగాపురం విమానాశ్రయం ఇక మార్చడంపై కేంద్ర పౌర విమానాయన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఇది ఆయనకు మనం ఇచ్చే నివాళి అని అభివర్ణించారు. గడువు ప్రకారం డిసెంబర్ 2026కి పూర్తి అవ్వాల్సిన విమానాశ్రయాన్ని ఆరు నెలల ముందే అంటే జూన్ 2026 కల్లా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తీసుకొస్తామని మరొకసారి తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆలోచనలకు అనుగుణంగా దేశంలోనే కాదు ప్రపంచంలోనే అత్యుత్తమ విమానాశ్రయాలలో ఒకటిగా అల్లూరి సీతారామరాజు విమానాశ్రయాన్ని తీర్చిదిద్దుతామని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు తెలిపారు.

ఏసీబీకి చిక్కిన ఓపెన్ స్కూల్ కో-ఆర్డినేటర్ కుమార్

అవినీతి ఉద్యోగిని మాటు వేసి పట్టుకున్న అధికారులు

అనకాపల్లి, సెప్టెంబర్ 18, మేజర్న్యూస్

అనకాపల్లి జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో బుధవారం ఏసీబీ దాడులు నిర్వహించింది. రూ.30,000 లంచం తీసుకుంటూ ఓపెన్ స్కూల్ కో-ఆర్డినేటర్ ఓ.కుమార్ ఏసీబీకి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. ఏసీబీ డిఎస్పీ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎలమంచిలి గీతాంజలి కాలేజీకి చెందిన ప్రిన్సిపల్ ఓపెన్ స్కూల్ స్టడీ సెంటర్ అనుమతుల కోసం గత నెలలో డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ సొసైటీ వారికి దరఖాస్తు చేసు కున్నారని, ఓపెన్ స్టడీ స్కూలు సెంటర్కు సంబంధించి గుంటూరు హెడ్ ఆఫీస్ నుంచి అనుమతులు పొందెందుకు, వాటి ప్రక్రియ మొదలు పెట్టేందుకు జిల్లా ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ కుమార్ 30,000 లంచం డిమాండ్ చేశాడని అన్నారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనకాపల్లి జిల్లా డీఈఓ కార్యాలయంలో కుమార్ 30,000 లంచం తీసు కుంటుండగా దాడిచేసి రెడ్ హాండెడ్‌గా పట్టు కోవడం జరిగిందన్నారు. నిందితుడిని అరెస్ట్ చేసి ఏసిబి కోర్టులో హాజరు పరుస్తామని ఏసీబీ డిఎస్పీ వివరించారు.

మహాకవి గురజాడ జయంతోత్సవాలు ఘనంగా నిర్వహించాలి

విజయనగరం బ్యూరో, సెప్టెంబర్ 18, మేజర్న్యూస్,

మహాకవి గురజాడ వెంకట అప్పారావు 162వ జయంతి ఉత్సవాలను ఈ నెల 21న ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ తెలిపారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్‌లో గురజాడ జయంతి ఉత్సవాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గురజాడ గృహం వద్ద ఉదయం 9 గంటలకు జ్యోతి ప్రజ్వలన గావించి మహాకవి గురజాడ విగ్రహానికి పూల మాలాలంకరణ జరుగుతుందన్నారు. అనంతరం గంటలకు గురజాడ సెంటర్‌లో విగ్రహానికి పూల మాలాలంకరణ గావించడం జరుగుతుందన్నారు. అనంతరం కలెక్టరేట్ ఆడిటోరియంలో సభా కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. గురజాడ వంశీయులను సత్కరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాలకు ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు హాజరవుతారని, ప్రజలంతా ఆహ్వానితులేనని గురజాడ అభిమానులు, సాహితీవేత్తలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు. గురజాడ జయంతి ఉత్సవాల సందర్భంగా గురజాడ గృహాన్ని, గురజాడ సెంటర్‌లో నున్న విగ్రహాన్ని విద్యుత్ కాంతులతో, పూల మాలలతో సుందరీకరించాలని మున్సిపల్ కమీషనర్‌కు కలెక్టర్ మిగతా 2లో

రేపటి నుంచి ఫిజీషియన్ వైద్యులు వార్షిక సదస్సు

మొదటి సారి విశాఖ వేదికగా 3 రోజుల పాటు సదస్సు -ఏడు రాష్ట్రాల నుంచి 1200 మందికి పైగా వైద్యులు రాక -ఏపీ ఫిజీషియన్ల సంఘం అధ్యక్షులు, కాన్ఫరెన్స్ చైర్మన్ డా.కే.రాంబాబు



విశాఖపట్నం, సెప్టెంబర్ 18, మేజర్న్యూస్

సౌత్ జోనల్, సౌత్ మిడ్ జోనల్ అసోసియేషన్ ఆఫ్ ఫిజీషియన్స్ ఆఫ్ ఇండియా వార్షిక సదస్సు ఈనెల 20న విశాఖపట్నంలో ప్రారంభంకానున్నట్లు ఆంధ్రప్రదేశ్ ఫిజీషియన్ల సంఘం అధ్యక్షులు, కాన్ఫరెన్స్ చైర్మన్ డాక్టర్ కే.రాంబాబు తెలిపారు. విమ్స్ సమావేశ మందిరంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈనెల 20 నుంచి 22 వరకు మూడు రోజులు పాటు నగరంలో వీఎంఆర్డీఏ చిల్డ్రన్ ఎరినాలో ఈ సదస్సు జరగనుందన్నారు. సౌత్ జోన్ ఫిజిషియన్ మిగతా 2లో

రెవెన్యూ అధికారులు దాగుడు మూతలు

మర్రివలస భూముల వ్యవహారంలో కొత్త ట్విస్ట్ -ఎస్.డి.టీని పక్కన పెట్టి చిన్న అధికారులపై చర్యలా? -రెండు గ్రీవెన్స్ ఫిర్యాదులతో వెల్లడైన విషయాలు..!

మొరకముడిదాం(విజయనగరం), సెప్టెంబర్ 18, మేజర్న్యూస్

గొల్లలమర్రివలస రెవెన్యూ భూముల వ్యవహారం అంతా ప్రహసనముగా మారింది. ఇక్కడ రెవెన్యూ అధికారులు తీరు చూస్తుంటే "ఆపరేషన్ సక్సెస్" కానీ పేషంటు డెత్" అన్న చందంగా ఉంది. కర్ర విరగకూడదు పాము చావకూడదు అన్నట్లు అధికారులు వ్యవహరిస్తున్నారు. మర్రివలస భూముల వ్యవహారంలో అధికారులు వ్యవహరిస్తున్న తీరుపై ఎన్నో సందేహాలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా భూ సర్వే కోసం అప్పట్లో ప్రభుత్వం మండలానికి ఒక సర్వే డిప్యూటీ తహసిల్దారుని నియమించింది. సర్వే జరిగే టప్పుడు తగాదాలు ఉంటే ఆ భూమిని డిస్ప్యూట్‌లో పెట్టడం సర్వే డిటీ విధుల్లో ఒక బాగం. ఆ దిశగా సర్వే డి.టీ చర్యలు తీసుకొని ఉంటే ఈ వివాదం వచ్చేది కాదు. ఇప్పుడు సర్వే డి.టీ తప్పుకొని తప్పంతా ముగ్గురు సర్వే అధికారులు, ఆ గ్రామ విఆర్ఓ పై నెట్టేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపణలు. ఇందులో మండల డిప్యూటీ తసిల్దార్ గిరిధర్ కు సంబంధం ఉన్నట్లు తెలుస్తోంది. ఆయన ప్రస్తావన కూడా రిపోర్టులో రాలేదని సమాచారం. ఆయన పై కూడా చర్యలు తీసుకోవాలని డిమాండు ఉంది. ఇప్పుడు గ్రామ విఆర్ఓ చనిపోయారు. సర్వే డి.టీ అప్పుడు వెబ్ లాన్డ్ లో చూడకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన వైనం వెలుగు లోకి వచ్చింది. ఈ తప్పిదం వల్లనే మర్రివలస భూ సర్వేలో గందర గోళం ఏర్పడిందని భాదితుని ఆరోపణ. బాధితుని గ్రీవెన్స్ ఫిర్యాదుకు సమాధానంలో, ఈ వివాదానికి కారకుడైన సర్వే డి.టీ పేరును తప్పించినట్లు సమాచారం. చిరుద్యోగిలపై రిపోర్టు తయారు అయినట్లు తెలుస్తోంది. దీనంతటికీ కారకుడైన సర్వే డి.టీపై కూడా చర్యలు తీసుకోవాలని భాదితురాలు పట్టుపడుతున్నట్లు తెలియ వచ్చింది. ఒక పక్క బలమైన ప్రతి పక్ష నాయకుడు మరోపక్క, అదికార పార్టీ కి చెందిన బలమైన మరో సీనియర్ నాయకుడు ల మధ్య జరుగుతున్న ఈ వ్యవహారంలో అధికారులుకు నిజం తెలిసికూడా, ఇది నిజమని చెప్పలేని పరిస్థితిలో ఉన్నారు. గొల్లలమర్రివలస లోనే కాదు మండలం లో జరిగిన వందలాది ఎకరాల భూసర్వే అంతా లోప భూయిష్టంగానే ఉంది. అసలు ఈ భూ సర్వేనే అవినీతి పుట్ట. ఇలాంటి సంఘటనలు ఒక్క సోమలింగాపురం పంచాయితీలో పదులు సంఖ్యలో ఉన్నట్లు బోగట్టా! శిరువూరి.నారాయణమ్మ అనే ఆమెకు సర్వహక్కులు ఉన్నా, జగనన్న భూ సర్వే చట్టం లో చిన్న మెలిక వలన తన యొక్క వంశ పారంపర్యంగా వస్తున్న భూమి ని కోల్పోయే పరిస్థితి రెవిన్యూ అదికారులు తెచ్చారని సూర్య నారాయణమ్మ ఆవేధన వ్యక్తం మిగతా 2లో

జీవీఎంసీ జోనల్ కమిషనర్లకు జోన్లు కేటాయింపు

విశాఖపట్నం, సెప్టెంబర్ 18, మేజర్న్యూస్

గ్రేటర్ విశాఖ మునిసిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ)లో పలువురు జోనల్ కమిషనర్లకు జోన్లను కేటాయిస్తూ జీవీఎంసీ కమిషనర్ సంపత్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. పలువురు జోనల్ కమిషనర్లను ఇటీవలే ప్రభుత్వం జీవీఎంసీ బదిలీ చేసింది. బదిలీపై వచ్చిన వారితో పాటు, ఇక్కడి నుంచి బదిలీ కాకుండా ఉన్న జోనల్ కమిషనర్లకు జోన్లను కేటాయిస్తూ బుధవారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. మధురవాడ (జోన్-2) జోనల్ కమిషనర్‌గా జి.శైలజా వల్లి వుండగా ఈమె స్థానంలో పి.సింహాచలంని నియమించారు. భీమిలి (జోన్-1) జోనల్ కమిషనర్‌గా కె.కనకమహాలక్ష్మీ ఉండగా ఈమె స్థానంలో పి.ప్రేమ ప్రసన్నను, జోన్-3 జోనల్ కమిషనర్‌గా జె.విజయలక్ష్మి ఉండగా ఈమె స్థానంలో కె.శివప్రసాద్‌ను, జోన్-4లో కమిషనర్‌గా బిహెచ్.సంతోష్ కుమారి ఉండగా అతని స్థానంలో ఎమ్.మల్లయ్యనాయుడిని, జోన్ -5లో కమిషనర్‌గా ఉన్న ఆర్.జి.వి .కృష్ణ ఉండగా అతని స్థానంలో బి.రామును, జోన్- 6లో కమిషనర్‌గా ఉన్న బి.సన్యాసినాయుడు స్థానంలో బి.ఆర్.ఎస్.శేషాద్రి లను నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పాటైన తరువాత పూర్తి స్థాయిలో రాజకీయాలకు చోటు లేకుండా బదిలీలు చేపట్టడం జరిగిందని తెలుస్తోంది.



జిల్లాలోని లేఅవుట్ల పరిశీలన

లబ్దిదారుల జాబితాపై ఆరా : రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ ఎండీ రాజాబాబు

విశాఖపట్నం, సెప్టెంబర్ 18, మేజర్న్యూస్

రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ ఎండీ రాజా బాబు జిల్లాలోని ఇళ్ల స్థలాల లే అవుట్లను పరిశీలించారు. బుధవారం జిల్లాకు విచ్చేసిన ఆయన ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకంలో చేపడుతున్న ఇళ్ల నిర్మాణాల లేఅవుట్లను సందర్శించారు. అక్కడి తాజా పరిస్థితులను గమ నించారు. జిల్లా అధికారులకు తగిన ఆదే శాలు జారీ చేశారు. పర్యటనలో భాగంగా తంగుడుబిల్లి, గిడిజాల, జగన్నాథపురం, ముదపాక, గొల్లలపాలెం పరిధిలోని లేఅవుట్లను తనిఖీ చేసి అక్కడ నిర్మాణ పరిస్థితులను తెలుసుకున్నారు. జిల్లా గృహ నిర్మాణ శాఖ పీడీ డి.అఖిల దగ్గరుండి అన్ని లేఅవుట్లను చూపించారు. వాటి స్థితిగతులను ఎండీకి వివరించారు. ఇప్పటి వరకు జరిగిన నిర్మాణాలు, జియో ట్యాగింగ్, లబ్ధిదారుల వివరా లను తెలిపారు. ఇటీవల జిల్లాలో జరిగిన సమావేశాలు, తీసుకున్న నిర్ణయాల గురించి వెల్లడించారు. పర్యటనలో ఆయన వెంట జిల్లా గృహ నిర్మాణ శాఖ ఈఈ సత్యనారాయణ, డీఈలు, ఏఈలు తదితరులు ఉన్నారు.

అంగన్వాడీల్లో మౌలిక వసతులకు రూ.2.55 కోట్లు

నిర్దేశిత లక్ష్యాలు సకాలంలో చేరుకోవాలి : జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ స్పష్టీకరణ

పార్వతీపురం, సెప్టెంబరు 18, మేజర్న్యూస్

జిల్లాలో అంగన్ వాడి సెంటర్లలో మంచినీరు, టాయిలెట్స్ ఏర్పాటుకు నిధులు మంజూరయినట్లు, ఆయా నిధులు నిర్దేశించిన మౌలిక వసతుల కల్పనకు మాత్రమే వినియోగించుకోవాలని కలెక్టరు ఏ. శ్యామ్ ప్రసాద్ తెలిపారు. బుధవారం కలెక్టరు కార్యాలయ సమావేశం మందిరంలో వివిధ ప్రభుత్వ శాఖలకు కేటాయించిన లక్ష్యాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సమీక్షా సమావేశంలో నీటిపారుదల, విద్య, స్కిల్ డెవలప్మెంటు, మునిసిపల్, మెప్మా, టిడ్కో, ఇంజనీరింగు, ఉపాధిహామీ, సెర్ప్, హేండూ ల్లమ్, వెల్ఫర్ డిపార్టుమెంట్స్, ఐసిడిఎస్, వైద్యశాఖలకు నిర్దేశించిన లక్షాలు, చేరుకున్న లక్ష్యాలపై సమీక్ష నిర్వహించారు. జిల్లాలో 469 అంగన్వాడి సెంటర్లలో టాయిలెట్స్ నిర్మించుటకు ఒక్కొక్క సెంటరుకు ముప్పది ఆరు వేల రూపాయలు, 512 సెంటర్లలో మంచినీటి సదుపాయం కొరకు సెంటరుకు పదిహేడు వేల రూపాయలు చొప్పున 2.55 కోట్ల రూపాయల నిధులను మహిళాశిశు సంక్షెమశాఖ డైరెక్టరుతో మాట్లాడి విడుదల చేయించడం జరిగిందని, పనులను చేపట్టుటకు గాను నిధులను జిల్లా గ్రామీణ నీటి సరఫరా ఇంజనీరింగు విభాగానికి అప్పగించి పనులను వెంటనే మొదలుపెట్టి పూర్తిచేయాలని అదికారులను ఆదేశించారు. వివిధ శాఖల అధికారులు వారికి నిర్దేశించిన లక్ష్యం, సాధించిన లక్ష్యాలను జిల్లా కలెక్టరుకు వివరించారు. పురపాలక శాఖకు సంబంధించి పార్వతీపురం అన్నకేంటీన్ ప్రారంబోత్సవానికి సిద్దంగా ఉందని, పాలకొండలో అన్నక్యాంటీన్ పనులు పూర్తికానున్నట్లు తెలిపారు. 80.28 కి.మీ. మేర కాలువలలో పూడికతీతపనులు చేపట్టినట్లు తెలిపారు. టిడ్కోకు సంబంధించి పార్వతీపురంలో 768 ఇండ్లు నిర్మాణం పూర్తి చేయడం జరిగిందని, మంచినీటి సదుపాయం, అంతర్గతరోడ్లు, మురుగునీటి సదుపాయం కల్పించవలసి ఉందని, సాలూరులో 192 ఇండ్లు నిర్మాణపనులు పునప్రారంభించవలసిఉందని తెలిపారు. గ్రామ పంచాయతీకి సంబంధించి జిల్లాలో గల 138 చెత్తనుండి సంపద తయారీ కేంద్రాలలో 26 పనిచేస్తున్నాయని, మిగిలిన వాటిని అక్టోబరు 2వ తేదీనుండి నూరుశాతం పనిచేయనున్నట్లు అధికారులు తెలిపారు. హేండ్లూమ్ అండ్ టెక్స్టైల్ అదికారులు కనీస లక్ష్యాలను పూర్తిచేయక పోవడంపై జిల్లా కలెక్టరు అసంతృప్తి వ్యక్తంచేసారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా రెవిన్యూ అదికారి జి. కేశవనాయుడు, ముఖ్య ప్రణాళిక అధికారి వీర్రాజు, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ వై సత్యం నాయుడు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాల్లో అక్రమ నిర్మాణాలు!

లేని సర్వే నెంబర్‌తో రిజిస్ట్రేషన్లు -నిద్రరోడుతున్న 'రెవెన్యూ' -రికార్డులు పరిశీలించకుండా ప్లాన్లు మంజూరు -అక్రమ రిజిస్ట్రేషన్లు, భవన నిర్మాణ ప్లాన్ల మంజూరుపై ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలి



విశాఖపట్నం, సెప్టెంబర్ 18, మేజర్న్యూస్

ప్రభుత్వ స్థలాలు, ఆక్రమణకు పాల్పడితే కఠిన చర్యలు తీసు కుంటామని చెబుతున్న రెవెన్యూ అధికారుల ప్రకటనలు, వట్టి మాటలవుతున్నాయి. కబ్జా చేసిన వారికి సహాయకారులుగా వ్యవహారి స్తున్న పరిస్థితులు నెలకొనడంతో, ప్రభుత్వ స్థలాలకు రక్షణ లేకుండా పోతుందని స్థానికులు విమర్శిస్తున్నారు. పెద్దగదిలి 12వ వార్డు బాల మురళినగర్‌లో భారీ స్థాయిలో అక్రమ నిర్మాణం జరుగుతుంది. హనుమంతవాక కూడలి నుండి సాయిబాబా టెంపుల్ వైపు వెళుతున్న రహదారిలో కొండను తవ్వి భారీ ఎత్తున భవన నిర్మాణం జరుగుతోంది. నిజానికి ఈ కొండ ప్రాంతం సర్వే సంఖ్య 24. కాని సర్వే సంఖ్య 67/3 పేరిట భవన నిర్మాణానికి అనుమతులు తెచ్చుకున్నారు. సదరు నిర్మాణం చేస్తున్న గుత్తేదారున్ని (భవన నిర్మాత) అడిగితే రెవెన్యూ అధికార్లు ఇచ్చిన మూడు పట్టాదారులు కలిసి ఈ భవన నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు. దశాబ్దన్నర కాలం క్రితమే వీరికి పట్టాలిచ్చారనుకున్నా సర్వే సంఖ్య (67/3) ఎక్కడో వుంది. ఒక్కొక్కరికి అరవై గజాలు చొప్పున ఇచ్చినా 284 చదరపు గజాల స్థలంలో ఎలా నిర్మిస్తారు? పట్టా భూముల్లో టిడిఆర్ను ఎలా మిగతా 2లో

రేపటి నుంచి ఫిజీషియన్ వైద్యులు వార్షిక సదస్సు

(మొదటి పేజీ తరువాయి)

సదస్సు విశాఖలో జరగడం ఇదే మొదటిసారన్నారు. ఈ సదస్సులో దేశ వ్యాప్తంగా ఉన్న 60 మందికి పైగా ప్రముఖ వైద్యులు ఈ మూడు రోజులు సదస్సులో ప్రసంగించనున్నట్లు తెలిపారు. ఈ సదస్సుకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్నాటక రాష్ట్రాలతో పాటు లక్షదీవులు, పాండిచ్చేరి నుంచి 1,100 నుంచి 1200 మంది వైద్యులు పాల్గొంటారని అంచనా వేస్తున్నా మన్నారు. మూడు రోజులు పాటు నిర్వహించే ఈ సదస్సులో వైద్యులకు.. వైద్య విద్యార్థులకు వైద్య విధానంలో వచ్చిన మార్పులు, నూతన పద్ధతులు తదితర అంశాలు గురించి వివరిస్తారన్నారు.ఈ సదస్సులో పోస్టుగ్రాడ్యుయేషన్ విద్యార్థులకు గోల్డ్ మెడళ్లు, అవార్డులు అందజేయనున్నామన్నారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఈ సదస్సులో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సదస్సులో సౌత్ జోన్ నుంచి ఏ ఐ జి చైర్మన్ డాక్టర్ నాగేశ్వర రెడ్డి, ప్రముఖ క్యాన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ సెంథిల్ రాజప్ప, బెంగుళూర్ కి చెందిన ప్రముఖ న్యూరో ఫిజీషియన్ డాక్టర్ సతీష్ చంద్ర తో పాటు పలు వైద్య విభాగంలో నిపుణులైన వైద్యులు హాజరుకానున్నారన్నారు.

అక్రమ రవాణా నియంత్రణకు విస్తృత తనిఖీలు

(మొదటి పేజీ తరువాయి)

కుటుంబానికి ఆసరా కావాలని తెలిపారు. ప్రజలు గంజాయి అక్రమ రవాణా, గంజాయి సేవించిన అటువంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడే వారి సమాచారాన్ని స్థానిక పోలీసులు గాని, డైల్ 100/112 సామాజిక బాధ్యతగా తెలియజేయాలని, తెలియజేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. నర్సీపట్నం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్.రేవతమ్మ, నర్సీపట్నం టౌన్ ఎస్సై సుధాకర్, అనకాపల్లి టౌన్ ఎస్సై అలీ షరీఫ్, పోలీస్ జాగీలాలు టీం లతో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు.

మహాకవి గురజాడ జయంతోత్సవాలు ఘనంగా నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి)

ఆదేశించారు. సాహితీవేత్తల సన్మానాలకు అవసరమగు శాలువలు, పూల దండలను ఏర్పాటు చేయాలనీ స్థానిక తహసిల్దార్ కూర్మనాథ్‌కు సూచించారు. ఆహ్వాన పత్రాలను అందరికీ అందేలా చూడాలని డి.ఆర్.ఓ అనిత కు తెలిపారు. తాగు నీరు, స్నాక్స్ తదితర ఏర్పాట్లను చూడాలని , విద్యార్థులను ఈ కార్యక్రమాలకు హాజరయ్యేలా చూడాలని డి.ఈ.ఓ కు సూచించారు.డి.ఆర్.ఓ అనిత, మున్సిపల్ కమీషనర్ నల్లనయ్య , డి.పి.ఆర్.ఓ డి. రమేష్, సంగీత కళాశాల ప్రిన్సిపాల్ జిల్లా పర్యాటక అధికారి లక్ష్మీనారాయణ, కే.ఎ.వి.ఎల్.ఎన్ శాస్త్రి, తహసిల్దార్ కూర్మనాథ్ తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ అధికారులు దాగుడు మూతలు

(మొదటి పేజీ తరువాయి)

చేస్తున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. డాక్యుమెంట్ నెంబర్ 1478లో సూర్య నారాయణమ్మ పేరుతో 1989లో 1.26 సెంట్లు భూమి రిజిస్టరు కాబడినట్లు సూర్యనారాయణమ్మ ఆదారాలు చూపుతోంది. అదే భూమికి 2017 లో కూడా అప్పటి మండల సర్వేయరు తమ్మన్న స్వామి సూర్య నారాయణమ్మ పేరున సర్వే రిపోర్ట్ ఇచ్చారు. ఇదిలా ఉండగా మొన్న జరిగిన భూసర్వేలో అదే భూమి అదే గ్రామానికి చెందిన శిరివూరు.శారద ఆక్యుపేషన్ లో ఉన్నట్లు సర్వే అధికారులు శిరివూరి.శారద పేరున ఎంజాయ్ మెంట్లో నమోదు చేసేసారు.ఆ సమయంలో ఇరు వర్గాలు మధ్య గొడవలు జరిగాయని సమాచారం. అప్పుడే సర్వే డి.టీ ఆ భూమిని డిస్ప్యూట్ లో పెట్టాలి. సర్వే డి.టీ నిర్వాకం వల్లనే ఇంత వరకూ వచ్చిందని ఆరోపణలున్నాయి. మొత్తం మీద ఈ భూ వ్యవహారం అధికారులు మెడకు చుట్టుకొని, యస్ డి.టీ తప్పుకొని, చిరుద్యోగుల పై వేటు పడే వరకూ వెళ్ళే సూచనలు స్పష్టంగా కనపడుతున్నాయి. మధ్యే మార్గంగా పెద్దలు చొరవ తీసుకుని ఈ వివాదానికి ముగింపు పలకక పోతే, చిరుధ్యోగులు బలికాక తప్పదని ప్రస్తుతం జరుగుతున్న పరిణామాల బట్టి తెలుస్తోంది.

ప్రభుత్వ స్థలాల్లో అక్రమ నిర్మాణాలు!

(మొదటి పేజీ తరువాయి)

అనుమతిస్తారు? మరో కిరికిరి ఏమిటంటే, అంతకు మునుపు ఇక్కడ రెండు ఇళ్లు వుండేవట! వాటి డోర్. సంఖ్యలు 18-184/1 మరియు 18-185లుగా వుండగా, ఇప్పుడు అపార్టుమెంట్ నిర్మిస్తున్నారు. మహా నగరపాలక సంస్థ ఖజానాకి ఎన్ని విధాలుగా ఈ విభాగం నష్టపరుస్తుందో ఆలోచించండి! అటు ప్రభుత్వ భూమికి, ప్రకృతి సంపదకు ఖజానాకి కూడా తూట్లు పొడిచారు. ఇటు అధికార్లు వారి సొంత ఖజానా నింపుకొన్నారు. యాభై వార్డులో 2022లో దరఖాస్తు చేస్తే, 2023లో అనుమతిలివ్వగా, 2024లో నిర్మాణం చేపట్టారు. అదే ప్రస్తుతం 12వ వార్డులో జరుగుతున్న అక్రమ నిర్మాణంలో జనవరి 25, 2024లో దరఖాస్తు చేస్తే, మార్చి 27, 2024లో అనుమతులొచ్చాయి! ఇప్పటికైనా సంబంధిత రివ్యూ అధికారులు గానీ టౌన్ ప్లానింగ్ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నాను.

స్వచ్ఛతా స్వభావం, స్వచ్ఛతా సంస్కారం పరిశుభ్రతకు నిదర్శనం

స్వచ్ఛతా హి సేవలో ప్రజల భాగస్వామ్యమే ప్రధానం -విశాఖ నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి

విశాఖపట్నం, సెప్టెంబరు 18, మేజర్‌న్యూస్

స్వచ్ఛతా స్వభావం, స్వచ్ఛతా సంస్కారం పరిశుభ్రతకు నిదర్శనమని, స్వచ్ఛతా హి సేవ లో ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, నివాసిత సంక్షేమ సంఘాలు భాగస్వామ్యం కావాలని విశాఖ నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి పేర్కొన్నారు. బుధవారం ఆర్.కె.బీచ్ సమీపంలో స్వచ్ఛ భారత్ మిషన్ ఆదేశాల మేరకు జివిఎంసి, ఎ.పి.టూరిజం సంయుక్తంగా నిర్వ హించిన "స్వచ్ఛతా హి సేవ 2024" కార్యక్రమములో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్, జివిఎంసి కమీషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ లతో కలసి ఆమె ముఖ్య అతిదిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, "స్వచ్ఛతా హి సేవ సేల్ఫీ బూత్‌ను ఆవిస్కరించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ మాట్లాడుతూ విజయవాడ వరద ముంపు ప్రాంతాలలో పారిశుధ్య, పరిశుభ్రతా పనులను నిరంతరంగా నిర్వహించిన జివిఎంసి పారిశుధ్య కార్మికులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ప్రజల సహకారం, పారిశుధ్య కార్మికుల సేవలతోనే విశాఖ నగరం దేశంలోనే నాల్గవ పరిశుభ్ర నగర స్థాయిని దక్కించుకుందన్నారు. స్వచ్ఛ భారత్ మిషన్ ఆదేశాల మేరకు "స్వచ్ఛత హి సేవ 2024" కార్యక్రమాలు అక్టో బర్ 2వ తేది వరకు నగరంలో జివిఎంసి నిర్వహిస్తుందని, అక్టోబర్ 2వ తేదిన గాంధీ జయంతిని పురస్కారించుకొని "స్వచ్ఛతా దివాస్" కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. విశాఖ నగర పరిశుభ్రతకు ప్రాధాన్యమిస్తూ స్వచ్ఛంద సంస్థలు, ఎన్.జి.ఒ.లు, నివాసిత సంక్షేమ సంఘాలు భాగస్వామ్యం కావాలని, స్వచ్ఛతా స్వభావం, స్వచ్ఛతా సంస్కారం పరిశుభ్రతకు నిదర్శనమని అందరూ భావించాలని, ప్రజా అవగాహన కొరకు కళాజాత, వాక్ థాన్, సైకిల్ థాన్ తదితర కార్యక్రమాలు జివిఎంసి చేపడుతుందన్నారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ వస్తువులకు స్వస్తి పలకాలని, నైట్ ఫుడ్ కోర్ట్ ల వద్ద, బహిరంగ ప్రదేశాలు రోడ్లపై, కాలువలలో, ఫుట్పాత్‌లపై వ్యర్థాలను పడవేయకుండా పరిశుభ్రతను ప్రజలు అందరూ పాటించినట్లయితే విశాఖ నగరం దేశంలోనే ఆకర్షిత నగరంగా, పరిశుభ్ర నగరంగా ప్రథమ స్థానాన్ని దక్కించుకుంటుందని అందుకు ప్రజలు అందరూ భాగస్వామ్యమై సహకరించాలని కోరారు.

'స్వచ్ఛత హి సేవ 2024" కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములు కావాలి .. జిల్లా కలెక్టర్

అనంతరం విశాఖ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ప్రతి రోజూ, ప్రతి గంటా పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యమిస్తూ వ్యక్తిగత పరిశుభ్రత కూడా పాటించాలన్నారు. పరిశుభ్రత ప్రతి మనిషికి ఒక అలవాటుగా కావాలన్నారు. ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలు బహిరంగ ప్రదేశాలలో పడవేయకుండా జాగ్రత్తలు వహించిన ట్లయితే ఎటువంటి వరదలు సంభవించినా నగరానికి నష్టం వాటిల్లదని, సముద్రం కలుషితం కాకుండా మత్స్య సంపదను పెంపొందించుకోగలమన్నారు. విశాఖ నగరం దేశంలోనే పరిశుభ్ర నగర ఖ్యాతిని పొందిందని, ప్రథమ స్థానమే లక్ష్యంగా జివిఎంసి యంత్రాంగం కృషి చేస్తుందని, అందుకు ప్రజలందరూ "స్వచ్ఛత హి సేవ 2024" కార్యక్రమాలలో భాగస్వామ్యం కావాలని అన్నారు. ప్రతి ఒక్కరు పరిశుభ్రత పాటించడం ద్వారా విశాఖ నగరం విహార యాత్రికులను, తీర్థ యాత్రికులను ఆకట్టుకుంటుదన్నారు.

నగరంలో స్వచ్ఛతా కీ భాగీదారీ, సంపూర్ణ స్వచ్ఛత, సఫాయిమిత్ర సురక్షా శిబిరం కార్యక్రమాలు నిర్వహణ : జివిఎంసి కమీషనర్

అనంతరం జివిఎంసి కమీషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ మాట్లాడుతూ విశాఖ నగర ప్రజల సహకారంతో, జివిఎంసి యంత్రాంగ కృషితో స్వచ్ఛ సర్వేక్షన్ లో విశాఖ నగరం ప్రతి ఏటా అద్భుతాలను సృష్టిస్తోందన్నారు. నగరంలో 83 ప్రాంతాలు అపరిశుభ్రంగా వున్నాయని, వాటిని పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు "స్వచ్ఛత హి సేవ 2024" కార్యక్రమాన్ని ఒక సంజీవినిలా స్వచ్ఛ భారత్ మిషన్ రూపొందించిందన్నారు. స్వభావ్ స్వచ్ఛత, సంస్కార్ స్వచ్ఛత నేపథ్యంగా స్వచ్ఛతా కీ భాగీదారీ, సంపూర్ణ స్వచ్ఛత, సఫాయిమిత్ర సురక్షా శిబిరం అనే మూడు ప్రధాన అంశాలతో విశాఖ నగరంలో పరిశుభ్రత చర్యల దిశగా ప్రజలను భాగస్వామ్యం చేస్తూ అవగాహన సదస్సులు, ర్యాలీలు, మార్ థాన్‌లు, పోటీలు, ఎంపిక చేసిన పబ్లిక్ ప్రదేశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం, సోషల్ మీడియా ద్వారా ప్రజలను భాగస్వామ్యం చేసేలా అవగాహన కల్పించడం, పరిశుభ్రత డ్రైవ్ లు నిర్వహించడం, మురుగు, బ్లాక్ స్పాట్ లను తొలగింపుపై దృష్టి సారించడం, ప్రధానంగా మార్కెట్లు, పాఠశాలలు, పబ్లిక్ ట్రాన్స్ పోర్ట్ హబ్ లు, పర్యాటక ప్రదేశాలు, వాటర్ బాడీస్, శుభ్రత పై దృష్టి సారించడం, శానిటేషన్ ఉద్యోగులకు ఆరోగ్య పరిక్షలు నిర్వహించడం, భద్రతా వస్త్రాల పంపిణీ, సామాజిక సంక్షేమ లింకేజులు అందించేందుకు శిభిరాలను జివిఎంసి ఏర్పాటు చేస్తుందన్నారు. "స్వచ్ఛత హి సేవ 2024" కార్యక్రమాలు అక్టోబర్ 2వ తేదీ వరకు నగరంలో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ జివిఎంసి నిర్వహిస్తుం దన్నారు. అందులో భాగంగా స్వచ్ఛతా శిబిరాన్ని అన్ని ఆసుపత్రుల సహాయంతో నగరంలో నిర్వహించడం జరుగుతుం దన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్-2024లో విశాఖ నగరాన్ని ప్రథమ స్థానం ద్యేయంగా జివిఎంసి యంత్రాంగం కృషి చేస్తుందని, అందుకు ప్రజలు భాగస్వామ్యంతో విశాఖ నగర అభివృద్ధికి సహకరించాలని కమీషనర్ విజ్ఞప్తి చేసారు. అనంతరం అదనపు కమీషనర్ డి.వి. రమణ మూర్తి, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్ మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ మిషన్ ఆదేశాల మేరకు "స్వచ్ఛత హి సేవ 2024" కార్యక్రమాలు సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు నగరం లో ప్రజల భాగస్వామ్యంతో నిర్వహించడం జరుగుతుందని, అక్టోబర్ 2వ తేదిన గాంధీ జయంతి ని పురస్కరించుకొని స్వచ్ఛత దివాస్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ప్రత్యేక ప్రతిభ కనబరచిన పారిశుధ్య కార్మికులకు సత్కరించడం జరుగుతుందని వారు తెలిపారు. అనంతరం విజయవాడలో వరద ముంపు ప్రాంతాలలో జివిఎంసి పారిశుధ్య కార్మికులు చేసిన సహాయక చర్యలకు అభినందిస్తూ వారికి రెండు జతల వస్త్రాలను అందిస్తూ, సఫాయి మిత్ర వర్గాలను మేయర్, కలెక్టర్, కమీషనర్ సత్కరించారు. అనంతరం "స్వచ్ఛత హి సేవ 2024" పోస్టర్ ను విడుదల చేసి, స్వచ్ఛ భారత్ మిషన్ ప్రతిజ్ఞను అందరితో కలసి చేసి బీచ్ లో వ్యర్థాలను వెలికి తీసి అందరికి స్ఫూర్తిని కలిగించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బ్యాంకు అఫ్ ఇండియా ప్రతినిధులు 7 లక్షల రూపాయల చెక్కును జివిఎంసి వ్యర్థాల తరలింపు వాహనాల కొనుగోలు నిమిత్తం మేయర్ కు అందించారు. జిల్లా పరిషత్ సిఇఒ సత్యనారాయణ, ఎ.పి.టురిజం అధికారి జ్ఞాన వేణి, కార్పొరేటర్లు పి.వి.సురేష్, బిపిన్ జైన్, గాడు చిన్ని కుమారి లక్ష్మి, జివిఎంసి జోనల్ కమీషనర్ లు, పి.డి.-యుసిడి ఎం.వి.డి.ఫణిరాం, పర్యవేక్షక ఇంజనీర్లు, సహాయ వైద్యాధికారులు, పాల్గొన్నారు.

సఫాయిమిత్ర సురక్ష శిబిరంలో పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య పరీక్షలు

జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తి

విశాఖపట్నం, సెప్టెంబరు 18, మేజర్‌న్యూస్

స్వచ్ఛ భారత్ మిషన్ స్వచ్ఛత హి సేవ -20 24 కార్యక్రమాలలో భాగంగా సఫాయి మిత్ర సురక్షా శిబిరంలో పారిశుద్ధ్య కార్మిక లకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగిం దని జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి. రమణమూర్తి పేర్కొన్నారు. బుధవారం జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ ఆదేశాల మేరకు అదనపు కమిషనర్ స్వచ్ఛత హి సేవా 2024లో భాగంగా జీవీఎంసీ జోన్ 4 నందు 34వ వార్డు పరిధిలోని కొబ్బరి తోటలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్ తో కలసి సఫాయిమిత్ర సురక్షా శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ స్వచ్ఛత హి సేవా 2024 ప్రారంభోత్సవ వేడుకల్లో భాగంగా ఈరోజు సఫాయిమిత్రా సురక్ష శిబిరం ఏర్పాటు చేయడమైనదని, ఈ శిబిరంలో పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడమైనదని,ఈ కార్యక్రమం అక్టోబర్ 5వ తేదీ వరకు నిర్వహిస్తామని తెలిపారు. ప్రతి సఫాయిమిత్రా పారిశుద్ధ్య కార్మికులకు, ఉద్యోగులకు ఆరోగ్యపరీక్షలు నిర్వహించి వారి సంక్షేమానికి కృషి చేయడం జరుగుతోందన్నారు. అనంతరం ప్రధాన వైద్యాధికారి మాట్లాడుతూ స్వచ్ఛత హి సేవా 2024లో భాగంగా సఫాయిమిత్రా పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యమే లక్ష్యంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరుగు తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ వైద్యాధికారి డాక్టర్ కృష్ణంరాజు, ఎన్.యు.హెచ్.ఎమ్ కన్సల్టెంట్ శశిభూషణ్, శానిటరీ సూపర్ వైజర్లు, శానిటరీ ఇన్ స్పెక్టర్లు, సఫాయిమిత్రా పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

సెప్టెంబరు 28న 5వ జోన్‌లో బహిరంగ వేలం ప్రకటన

విశాఖపట్నం, సెప్టెంబరు 18, మేజర్‌న్యూస్

మహా విశాఖ నగర పాలక సంస్థ, జ్ఞానాపురం, జోన్-5, పరిధిలో గల వార్డు నెం 40 నుండి 63 వరకు సంబంధించిన ఖాళీగా ఉన్న దుకాణాలు, కళ్యాణ మండపములు, రోడ్డు సైడ్ మార్కెట్ల కు తేది.28-09-2024, ఉదయం 11.00 లకు 5 వ జోనల్ కార్యాలయము, జ్ఞానాపురం నందు దిగువ తెలిపిన వివరాలు వారిగా బహిరంగ వేలము నిర్వహించబడునని జోనల్ కమీషనరు ఆర్.జి.వి.క్రిష్ణ బుధవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. వార్డు నెం.60 గుల్లల పాలెం షాపింగ్ కాంప్లెక్స్ లో దుకాణము నెం. 8,22,24,48,52, 54,55,56,57 మరియు 58, సంజీవయ్య కాలనీ షాపింగ్ కాంప్లెక్స్ దుకాణము నెం.1 %ఉ% 2, అశోక్ నగర్ షాపింగ్ కాంప్లెక్స్ దుకాణము నెం.02, త్రినాధపురం షాపింగ్ కాంప్లెక్స్ దుకాణము నెం.01, వార్డు నెం 51 లోని మాధవ స్వామి కళ్యాణ మండపంలకు మూడు సంవత్సరాల కాల పరిమితి వరకు, మార్కెట్స్ లలో గుల్లలపాలెం దుకాణము రోడ్ పక్కన మార్కెట్స్ హాకర్ మండలం, పల్లివీది రోడ్ సైడ్ మార్కెట్, జనతా కాలనీ (బుధవారం) వారం మార్కెట్, కంచరపాలెం రోడ్ సైడ్ మార్కెట్, తాటిచెట్లపాలెం రోడ్ సైడ్ మార్కెట్, అక్కయ్యపాలెం రోడ్ సైడ్ మార్కెట్ లకు ఒక సంవత్సరం కాల పరిమితి వరకు గుత్తకిచ్చుటకు వేలం పాట జరుగును. కావున ఆసక్తి గల వారు వేలం పాటలో పాల్గొన వలసిందిగా కోరడమైనదని, తదుపరి పూర్తి వివరాల కొరకు జోన్-5 (జ్ఞానాపురం) కార్యాలయము పని దినములలో పర్య వేక్షకుని సంప్రదించగలరని జోనల్ కమీషనరు తెలియజేసారు.

పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం ఎన్.పి.ఎస్ వాత్సల్య

ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి - ఏఎస్బిఐ డెప్యూటీ జనరల్ మేనేజర్ పంకజ్ కుమార్

విశాఖపట్నం,సెప్టెంబర్ 18: మేజర్‌న్యూస్:

పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం ఎన్.పి.ఎస్ వాత్సల్య యోజన పథకం ఎంతగానో దోహదపడుతుందని ఎస్బిఐ డెప్యూటీ జనరల్ మేనేజర్ పంకజ్ కుమార్ పేర్కొన్నారు. కావున ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా ఎన్.పి.ఎస్ వాత్సల్య యోజన పథకాన్ని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ న్యూఢిల్లీ లోని విజ్ఞాన్ భవన్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బుధవారం సాయంత్రం ప్రారంభించారు. సిరిపురం వద్ద నున్న స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా పరిపాలన విభాగంలో ఎస్బిఐ డెప్యూటీ జనరల్ మేనేజర్ పంకజ్ కుమార్, నాబార్డ్ డిడిఎం సామంత్ కుమార్, ఎల్డిఎం ఎం.శ్రీనివాస్, బ్యాంకు అధికారులు, విద్యార్థులు జిల్లా నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యారు. కార్యక్రమం అనంతరం డీజిఎం మాట్లాడుతూ ఎన్పిఎస్ వాత్సల్య యోజన కింద తల్లిదండ్రులు పింఛను ఖాతాలో పెట్టుబడి పెట్టడం ద్వారా వారి పిల్లల భవిష్యత్తు కోసం పొదుపు చేయవచ్చని అన్నారు. ఈ పథకం దీర్ఘకాలంలో సంపదను సృష్టించడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. ఇది చాలా పెట్టుబడి ఎంపికలను కలిగి ఉంటుంది, తల్లిదండ్రులు తమ పిల్లల పేరుతో ఏడాదికి కనీసం రూ. 1,000తో పెట్టుబడితో ప్రారంభించవచ్చని పేర్కొన్నారు. పిల్లలకు 18 ఏళ్లు నిండిన తర్వాత ఖాతా నుండి నిధులను ఉపసంహరించుకోవచ్చని ఆయన తెలిపారు. దీంతో సమాజంలోని అన్ని వర్గాలకు ఈ పథకం అందుబాటులోకి వస్తుందని, ఈ పథకం సమగ్రతను,ఆర్థిక భద్రతను ప్రోత్సహిస్తుందని వివరించారు. ఈ పథకం చిన్న మొత్తాల పథకమైనప్పటికీ అందరికీ ఉపయోగకరంగా ఉంటుందని, ఫలితాలు అమోఘమని స్పష్టం చేశారు. ఈ పథకంతో పిల్లల్లో పొదుపు అలవాటు కావడమే కాకుండా, వికసిత్ భారత్ ఏ 2047 నాటికి భారతదేశం ఆర్థికంగా ఎదగాలనే ప్రధానమంత్రి లక్ష్యానికి ఇది ఎంతగానో దోహదమవుతుందని ఆకాంక్షించారు. అన్ని జాతీయ బ్యాంకుల్లో దీన్ని ప్రారంభించుకోవచ్చని, దేశవ్యాప్తంగా అత్యధిక బ్రాంచులు కలిగిన ఎస్బిఐలో అత్యధికంగా ఖాతాలు తెరవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇంత మంచి పథకాన్ని మీకోసం కాకుండా మీ పిల్లల ఉజ్వల భవిష్యత్ కోసం ఆలోచన చేసి ఖాతాలు ప్రారంభించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో నాబార్డ్ డిడిఎం సామంత్ కుమార్, ఎల్డిఎం ఎం.శ్రీనివాస్, బ్యాంకు అధికారులు, విద్యార్థులు, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విశాఖ ఈస్ట్ ఏసీపీ గా లక్ష్మణమూర్తి కి పోస్టింగ్

విశాఖపట్నం,సెప్టెంబర్ 18: మేజర్‌న్యూస్:

1995 బ్యాచ్ ఎస్ ఐగా భాద్యతలు చేపట్టిన లక్ష్మణమూర్తి ఎసైగా విశాఖ టాస్క్ ఫోర్స్ చేసి అనంతరం సీఐ గా త్రీ టౌన్, పెందుర్తి, పీఎం పాలెం, భీమిలి, ఇంటిలిజెన్సీలలో పని చేసి ప్రస్తుతం అనకాపల్లి స్పెషల్ బ్రాంచ్ 2 సీఐగా విధులు నిర్వహిస్తూ పదోన్నతి పొంది విశాఖ ఈస్ట్ ఏసీపీగా నియమితులయ్యారు.

శ్రీ ఎల్లారమ్మ కమిటీ ఆధ్వర్యంలో దుర్గాదేవి నవరాత్రుల ఉత్సవ రాట

తగరపువలస, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్:

భీమిలి నియోజకవర్గం, తగరపువలస జీవీఎంసీ ఒకటో వార్డ్ రాములమ్మ థియేటర్ ప్రక్కన మెయిన్ రోడ్ లో శ్రీశ్రీ శ్రీ ఎల్లారమ్మ తల్లి ఉత్సవకమిటీ ఆధ్వర్యంలో దుర్గాదేవి నవరాత్రుల ఉత్సవరాట కార్యక్రమం జరిగింది. స్థానిక పెద్దలు గరే చంద్రమౌళి దంపతుల చేతుల మీదుగా బుధవారం ఉదయం 10:30 గంటలకు ఉత్సవ రాట పూజా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జీవీఎంసీ ఫస్ట్ డివిజన్ తెలుగు యువత అధ్యక్షులు గరే సదానంద పాల్గొన్నారు. సదానంద మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా దుర్గాదేవి నవరాత్రులు ఘనంగా నిర్వహిస్తాం అమ్మ వారి ఆశీస్సులతో పెద్దలు మా కమిటీ సభ్యుల సహకారంతో ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు సహకరించవలసిందిగా కోరుచున్నాను. ఈ కార్యక్రమానికి కమిటీ సభ్యులు భోగాపురం గోవింద్ కృష్ణ, వెంపాడు శ్రీనివాస్ రెడ్డి, వినోద్ కుమార్, రామ్ గోపాల్, పిల్లా సాయికుమార్ గిడుతూరి చిరంజీవి, షీలా నవీన్ వెంపాడు జనార్దన్ రెడ్డి, కటారి సునీల్ చిట్టిబాబు అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఎస్పీ గార్ని మర్యాద పూర్వకంగా కలిసిన విజిలెన్సు ఎస్పీ

విజయనగరం క్రైమ్, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్:

విజయనగరం జిల్లా ఎస్పీ శ్రీ వకుల్ జిందల్ ను శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం జిల్లాల విజిలెన్సు ఎస్పీగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన బర్ల ప్రసాదరావు సెప్టెంబరు 18న మర్యాద పూర్వకంగా కలిసి, పూలమొక్కను అందజేసారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ గారు విజిలెన్సు ఎస్పీ బర్ల ప్రసాదరావుకి శుభాకాంక్షలు తెలిపారు. 1989వ బ్యాచ్ డైరెక్ట్ సబ్ ఇన్స్పెక్టరుగా పోలీసు శాఖలో విశాఖపట్నం రేంజ్ నుండి ఎంపికైన బర్ల ప్రసాదరావు ఎంపికయ్యారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం రూరల్, విశాఖపట్నం సిటీలో వివిధ హోదాల్లో పనిచేసారు. రాష్ట్ర డిజిపి కార్యాలయంలోని టెక్టవర్స్ ను, కోస్టల్ సెక్యూరిటీ విభాగంలోను, విశాఖ సిటీలో ఎసిపిగాను, అదనపు ఎస్పీగా పని చేసి, ఇటీవల నాన్ క్యాడర్ ఎస్పీగా ఉద్యోగోన్నతి పొందారు. అనంతరం, రాష్ట్ర ప్రభుత్వం విజిలెన్సు ఎస్పీగా నియమించగా, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం జిల్లాల విజిలెన్సు ఎస్పీగా బాధ్యతలు చేపట్టారు. పోలీసుశాఖలో సమర్ధవంతమైన అధికారిగా, అధికారులు, క్రింది స్థాయి సిబ్బందితో మంచి సమన్వయం కలిగిన వ్యక్తిగా, అధికారిగా బర్ల ప్రసాదరావు పోలీసుశాఖలో మంచి పేరున్నది.

మోడీ పుట్టినరోజు సందర్భంగా రక్తదానం చేసిన యువత

దీపురుపల్లి, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్:

భారత ప్రధాని నరేంద్ర మోడీ 74వ పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకుని స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో బీజేపీ అసెంబ్లీ కో కన్వీనర్ మన్నెపురి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం బుధవారం నిర్వహించారు. మెగా రక్త దాన శిబిరాన్ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు ప్రారంభించారు. రక్తదాన శిబిరంలో 102 యూనిట్ల రక్తం సేకరించినట్టు నిర్వహకులు తెలియజేశారు. క

బిట్రగండ గ్రామంలో స్వేచ్ఛతాహి సేవ

డుంబ్రిగుడ, సెప్టెంబర్ 18 మేజర్‌న్యూస్:

మండలంలోని కొల్లాపూటు పంచాయితీ పరిధిగల బిట్రగండ గ్రామంలో బుధవారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు స్థానిక సర్పంచ్ పి.రామ్మూర్తి,సెక్రటరీ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామస్తులతో స్వేచ్ఛతహి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు స్వేచ్ఛతాహి సేవ వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరు వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.అనంతరం బ్యానర్ పట్టుకుని గ్రామంలో ర్యాలీ చేస్తూ గడపగడపకు సందర్శిస్తూ పరిసరాలు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, ఆశ కార్యకర్త తులమ్మ, అంగన్వాడి కార్యకర్త అప్పలమ్మ, వార్డు సభ్యుడు సుందర్, నేచర్ సంస్థ ఫీల్డ్ కోఆర్డినేటర్ కస్తూరి కావ్య ,డోక్రా గ్రూప్ సభ్యులు, గ్రామ వాలంటీర్ సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

కొత్తూరులోని హెూర్డింగులు పరిశీలించిన పంచాయతీ కార్యదర్శి

సూర్య కథనానికి స్పందన

అనకాపల్లి, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్:

మండలంలోని కొత్తూరు మేజర్ పంచాయతీలోని ఇళ్ల పై అనుమతులు తీసుకోకుండా ఏర్పాటు చేసిన భారీ హెూర్డింగులను పంచాయతీ కార్యదర్శి సుభాష్ బుధవారం పరిశీలించారు. నేటి దినపత్రిక సూర్యలో బుధవారం వచ్చిన 'పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న హెూర్డింగులు' కథనానికి స్పందించి పంచాయతీ వార్డు మెంబర్లు ఆధ్వర్యంలో కొత్తూరులోని హెూర్డింగులు కలిగి ఉన్న ఇళ్లను సందర్శించారు. అనుమతులు, పన్నులు విషయమై ఇంటి యజమానులతో చర్చించి తదుపరి జిల్లా పంచాయతీ అధికారిణి శిరీష రాణి ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా కార్యదర్శి సుభాష్ తెలిపారు.

స్వయం సహాయక సంఘాల బలోపేతానికి కృషి..!!

పలాస, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్:

స్వయం సహాయక సంఘాల బలోపేతానికి కృషి చేస్తున్నామని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష పేర్కొన్నారు. విజయవాడలోని మెప్మా ఎండీ తేజ్‌భరత్‌ను ఆయన కార్యాలయంలో ఎమ్మెల్యే గౌతు శిరీష బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె పలాస నియోజకవర్గానికి సంబంధించి స్వయంసహాయక సంఘాల పనితీరును వివరించారు. అలాగే ఆర్పీల జీతభత్యాలు అంశాన్ని ప్రస్తావిస్తూ, అందులోని సాంకేతిక సమస్యలను త్వరితంగా పరిష్కరించాలని కోరారు. పలాస నియోజకవర్గంలో ఎక్కువగా ఉద్దాన ప్రాంతముందని, ఇక్కడ లభించే ముడిసరుకుతో కుటీర పరిశ్రమలు ఏర్పాటుచేసుకునేందుకు డ్వాక్రా సంఘాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, అందుకనుగుణంగా అదనపు రుణ సదుపాయాన్ని కల్పించాలని, ఇందుకు సంబంధించిన సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు.

జీవీఎంసీ 2వ వార్డు సమస్యలపై జీవీఎంసీ కమిషనర్‌కు వినతి

భీమునిపట్నం, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్:

ఇటీవల తుఫాన్ కారణంగా జీవీఎంసీ జోన్ 1 రెండవ వార్డ్ లో ఏర్పడిన సమస్యలను పరిష్కరించాలని రెండో వార్డు కార్పొరేటర్, తెలుగుదేశం పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గాడు చిన్ని కుమారి లక్ష్మి జీవీఎంసీ కమిషనర్ పి. సంపత్ కుమార్ ను కలిసి వినపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెండో వార్డ్ లో తుఫాన్ కారణంగా పాడైన రోడ్లు, కాలువలు, విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని ఆమె కోరారు. దీనిపై కమిషనర్ సానుకూలంగా స్పందించారని త్వరితగతిన సమస్యలన్నీ పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని గాడుచిన్ని కుమారి లక్ష్మి తెలిపారు.

బాల గణపతి యూత్ ఆధ్వర్యంలో భారీ అన్న సమారాధన

– స్వామివారిని దర్శించుకున్న మాజీ డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు

దేవరాపల్లి, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్:

వినాయక నవరాత్రి మహెూత్సవాలను పురస్కరించుకొని మండల కేంద్రం దేవరాపల్లి లోని రామాలయం వద్ద బుధవారం రాత్రి భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. బాల గణపతి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద జరిగిన అన్న సమారాధన కార్యక్రమంలో వందలాదిమంది భక్తులు తరలివచ్చి స్వామి వారి ప్రసాదాన్ని స్వీకరించారు. అదే సమయంలో స్వామివారిని మాజీ డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు, ఎంపీపీ చింతల బుల్లిలక్ష్మి, జెడ్పిటిసి కర్రి సత్యం దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు వరదపురెడ్డి లలితా నాయుడు,కె.వి రమణ, వరదపురెడ్డి సింహాచలం నాయుడు, సోమిరెడ్డి పేరునాయుడు, గొర్రెపోటు రమాదేవి, బాల గణపతి యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఏపీయూడబ్ల్యుజె ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా మళ్ళ

అనకాపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్:

ఏపీయూడబ్ల్యుజె ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా మళ్ళ భాస్కరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు బుధవారం కసింకోట మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఏపీయూడబ్ల్యూజే అనకాపల్లి ప్రెస్ క్లబ్ సమావేశంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి కోరాడ చంద్రరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న జర్నలిస్టుల సమస్యలపై నీతిగా నిజాయితీగా పనిచేసే సంఘం ఏపీయూడబ్ల్యూజే అని అటువంటి సంఘంలో సభ్యులుగా ఉన్నామని చెప్పుకునేందుకు ప్రతి ఒక్కరు గర్వపడాలని పాత్రికేయులకు పిలుపునిచ్చారు. జర్నలిస్టుల హక్కుల కోసం పనిచేసే సంఘం ఏపీయూడబ్ల్యూజే అని రానున్న కాలంలో అనకాపల్లి జిల్లా కేంద్రంగా ఏపీయూడబ్ల్యూజే అనేక కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్రస్థాయిలో పటిష్టమైన నాయకత్వంతో పనిచేసే సంఘం ఏపీయూడబ్ల్యూజే అని అన్నారు. అర్హత కలిగిన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు మంజూరు విషయంలో సమిష్టిగా పనిచేయాలని కోరారు. ప్రతి ఒక్క జర్నలిస్టు హెల్త్ స్కీమ్ ను ఉపయోగించుకోవాలని కోరారు. అనకాపల్లి ప్రెస్ క్లబ్ (ఏపీయుడబ్ల్యూజే) అనుబంధం నూతన కార్యవర్గం ఏర్పాటు చేశారు. దీనిలో భాగంగా క్లబ్ నూతన అధ్యక్షునిగా మళ్ల భాస్కరరావు, ప్రధాన కార్యదర్శిగా భీమరశెట్టి గణేష్, కోశాధికారిగా సంబారు సత్యారావు, ఉపాధ్యక్షునిగా వెలగా జగదీష్. సహాయ కార్యదర్శిగా పావాడ సన్యాసిరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా వేగి రామచంద్రరావు, కమిటీ సభ్యులుగా కర్రి భాస్కరరావు, బోనుబాబు, బొద్దపు కిరణ్, దొడ్డి శ్రీను, బొద్దేడ శివాజీ, శ్రీకాంత్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో అనకాపల్లి జిల్లా ఏపీయుడబ్ల్యూజే అధ్యక్షులు పెంటకోట జోగినాయుడు, ప్రధాన కార్యదర్శి కోరాడ చంద్రరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మద్దాల రాంబాబు, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆళ్ల వెంకట అప్పారావు, జర్నలిస్టులు ఎంకేఆర్ ఆంజనేయులు(అంజిబాబు), సిలపరశెట్టి ప్రసాద్, ఎన్.సీతారాం, కె.శేఖర్, డీవీడీ కొండలరావు, సుబ్బు, రమణబాబు, శ్రీను, రవికుమార్, క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఎలక్ట్రానిక్ మీడియా కార్యవర్గంఅనకాపల్లి ప్రెస్ క్లబ్ ఎలక్ట్రానిక్ మీడియా నూతన కార్యవర్గం అధ్యక్షునిగా సీహెచ్ సర్వారావు (అవ్వ), ప్రధాన కార్యదర్శిగా భీమరశెట్టి నూకేష్, ఉపాధ్యక్షునిగా ఎన్.మున్నా, సహాయ కార్యదర్శిగా ఎం.శ్రీనివాసరావు, కమిటీ మెంబర్లుగా మణికుమార్, జానా లను ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు.

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

గొలుగొండ, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్:

అరటి చెట్టు కొమ్మల కత్తిరించే సమయంలో ప్రమాదవశాస్తూ చేతిలో ఉన్న ఇనుప కర్ర కత్తి విద్యుత్ వైర్లను తాకడంతో షాక్ తగిలి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. మండలంలో ఏటి గైరంపేట గ్రామానికి చెందిన వూటా వెంకటరమణ వ్యవసాయ కూలీ బుధవారం ఉదయం అరటి తోటలో కొమ్మలు కత్తిరించే పనిలో ఉండగా విద్యుత్ షాకే తగిలి మృతి చెందారు మృతి చెందిన వెంకటరమణ భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. అయితే రోలుగుంట పోలీసులు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించడం జరిగిందని ఎస్సై రామకృష్ణ తెలిపారు.

ఈవ్ టీ జింగ్ చేస్తే కటినచర్యలు

బొబ్బిలి రూరల్ సిఐ కె నారాయణ రావు

రామభద్రపురం, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్:

విద్యార్థులపై ర్యాగింగ్ ఈవ్ టీ జింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని బొబ్బిలి రూరల్ సిఐ కె నారాయణ రావు హెచ్చరించారు మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ హై స్కూల్లో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా మహిళలపై లైంగిక దాడులకు పాల్పడిన కఠినమైన చర్యలు చేపడతామని అన్నారు విద్యార్థులు కూడా సైబర్ మోసాలకు దూరంగా ఉండాలని డ్రగ్స్ వంటి వాటికి అలవాటు పడరాదని సూచించారు రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు ఇటీవల రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని కావున ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు ఈసాధన వెలమల ప్రసాద్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హైస్కూల్లో నేటి నుంచి టోర్నమెంట్ కం సెలక్షన్స్

రావికమతం, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్:

స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్లో ఈనెల 19 నుంచి 21 వరకు టోర్నమెంట్ కం సెలక్షన్స్ నిర్వహిస్తున్నామని ప్రధానోపాధ్యాయులు మల్లికార్జునరావు తెలిపారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో అండర్ 14 అండర్ 17 బాల బాలికలకు వివిధ విభాగాల్లో క్రీడా పోటీలు నిర్వహించి నియోజవర్గ స్థాయి పోటీలకు క్రీడాకారులు ఎంపిక చేస్తారని ఆయన తెలిపారు. ఈనెల 19న అండర్ 14 బాలురకు కబాడీ వాలీబాల్, కోకో, షటిల్ బ్యాడ్మింటన్ చెస్ యోగ అథ్లెటిక్స్ పోటీలు నిర్వహిస్తారన్నారు. అలాగే 20న అండర్ 17 బాలురకు, 21న 14,17 బాలికలకు పోటీలు నిర్వహిస్తారని చెప్పారు. వీటిలో ప్రతిభ కనబరిచిన వారిని నియోజవర్గ స్థాయి పోటీలకు ఎంపిక చేస్తారని ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున రావు వివరించారు.

నౌపడలో భారీ అన్నదాన కార్యక్రమం

సంతబొమ్మాళి, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్:

మండలంలో నౌపడ గ్రామం బజార్ వీధిలో గణేష్ నవరాత్రుల్లో భాగంగా బుధవారం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్న ప్రసాదాలు స్వీకరించిన భక్తులు మండపంలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహాన్ని భక్తులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ శుక్రవారం గణపతిని ఊరేగించి నిమజ్జనం చేస్తామని తెలిపారు.

బ్రాండెక్స్‌కు చెందిన బస్సుకు తప్పిన పెనుముప్పు

–బస్సులో విరిగిన స్టీరింగ్ రోడ్డు పక్కకు దూసుకెళ్లిన బస్సు

అనకాపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్:

అచ్చుతాపురం బ్రాండెక్స్ పరిశ్రమలకు వెళ్తున్న ఒక బస్సు స్టీరింగ్ విరిగిపోయి రోడ్డు పక్కన పొలాల్లోకి దూసుకుపోయిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న మహిళా ఉద్యోగులకు చిన్నపాటి గాయాలు కాగా వెంటనే మరో బస్సులో వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. కాగా ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉన్నప్పటికిని బస్సులో ఉన్న 50 మంది సురక్షితంగా ఉన్నారని పరిశ్రమల సిబ్బంది తెలిపారు.

వైభవంగా వినాయకుని నిమజ్జనం

విశాఖపట్నం, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్:

జై సంతోషి మాత కొలని లో క్రేజీ బాయ్స్ ఆధ్వర్యలో జరిగిన శ్రీ వరసిద్ధి వినాయక 11వ రోజు నిమర్జనం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ కోలనీకి సంబంధించిన 16మంది మహిళలతో కూడిన శ్రీ సిద్ధీశ్వరా కోలాటం, (5 సం") వయసు కలిగినా జషిక అనే బాలికతో సంగీతం ఇంకా మరెన్నో సంప్రదాయకరమైన కార్యక్రమలను జయప్రదంగా నిర్వహించారు.

టెక్నికల్ సర్టిఫికేట్ కోర్సు పలితాలు విడుదల

- డీఈఓ వెంకట లక్ష్మమ్మ

అనకాపల్లి, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్:

ఈ ఏడాది ఏప్రిల్ నెలలో నిర్వహించిన టెక్నికల్ సర్టిఫికేట్ కోర్సు డ్రాయింగ్, హ్యాండ్లూమ్ ఎవింగ్, టైలరింగ్, ఎంబ్రాయిడరీ కోర్సుల పరీక్షా పలితాలు విడుదల అయ్యాయని జిల్లా విద్యా శాఖ అధికారిణి ఎమ్.వెంకటలక్ష్మమ్మ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు డైరెక్టర్, ప్రభుత్వం పరిక్షల విభాగం, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ వారు సమాచారం విడుదల చేసియున్నారన్నారు. కావున అభ్యర్థులు అందరూ పలితాలను వెబ్ సైట్ www.bseap.rov.in నందు పలితాలను పరిశిలించు కోవలసినదిగా కోరడమైనది.

జాతీయస్తాయి క్రీడలుకు అసేంట్ విద్యార్థులు

ఆనందపురం, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్:

ఆనందపురం మండలంలో పాలవలస అసేంట్ పాఠశాలలో ఇద్దరు విద్యార్థులు జాతీయస్థాయిలో క్రీడలకు అర్హత సాధించారు. తిమనాస జగన్ చుక్క పార్థు విద్యార్థులు జాతీయస్థాయి చౌక్ బాల్ పోటీలకు ఎంపికయ్యారు. ఈనెల 22వ తేదీన రాజస్థాన్లో జరగబోయే జాతీయ స్థాయి పోటీల్లో ఆంధ్ర ప్రదేశ్ తరపున క్రీడల్లో పాల్గొంటారని స్కూల్ పి ఈ టి కమ్ విశాఖ జిల్లా చౌక్ బాల్ సెక్రెటరీ గాదిపల్లి సురేష్,డైరెక్టర్ బంగారునాయుడు, ఛైర్మన్ శంకర్రావు,తెలిపారు.

ప్రత్తి కొనుగోలుకు ఏర్పాట్లు చేయండి

రాజాం, రామభద్రాపురంలో కొనుగోలు కేంద్రాలు- మద్దతుధర క్వింటాకు రూ.7,521

: జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్

విజయనగరం, సెప్టెంబరు 18, మేజర్‌న్యూస్:

జిల్లాలో ప్రత్తికొనుగోలుకు ఏర్పాట్లు చేయాలని జాయింట్ కలెక్టర్ ఎస్.సేతు మాధవన్ అధికారులను ఆదేశించారు. ప్రత్తికొనుగోలుపై తన ఛాంబర్లో బుధవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ, జిల్లాలో సుమారు 1574 హెక్టార్లలో ప్రత్తి సాగువుతోందని, ఈనెల 23లోగా ఈ పంట ఈ క్రాప్ పూర్తి చేయాలని ఆదేశించారు. నవంబరు రెండో వారం నుంచి ప్రత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని, ఆ లోగా వాటికి సంబంధించిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. రాజాం, రామభద్రాపురంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది క్వింటాకు రూ.7,521గా మద్దతుధరను కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నిర్ణయించిందని తెలిపారు. తేమశాతం నిర్ణీత 8 శాతం కంటే ఎక్కువగా ఉన్నట్లయితే, శాతాన్ని బట్టి మద్దతు ధర క్రమంగా తగ్గుతుందని వివరించారు. తేమ 12 శాతం కంటే ఎక్కువ ఉంటే కొనుగోలు చేయడం కుదరదని, అందువల్ల రైతులు ప్రత్తి పంటలో తేమ ఎక్కువ లేకుండా తగిన చర్యలను తీసుకోవాలని సూచించారు. ప్రతీరైతు తాము పండించిన ప్రత్తిని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి, కనీస మద్దతు ధరను పెంచాలని జెసి కోరారు. తక్కువధరకు బయట మార్కెట్లో విక్రయించి నష్టపోవద్దని, రైతుల శ్రేయస్సు కోసమే ఈ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతోందని తెలిపారు. జిల్లాలో ఈ ఏడాది సుమారు 1900 మెట్రిక్ టన్నుల ప్రత్తి పండే అవకాశం ఉందని, ఈ మేరకు కొనుగోలుకు, గోదాములకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. గోదాములవద్ద, స్పిన్నింగ్ మిల్లువద్ద అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. రాజాం ఏఎంసి గోదాము నుంచి రామభద్రాపురం స్పిన్నింగ్ మిల్లుకు ప్రత్తిని తరలించేందుకు, రవాణా ఛార్జీలపైనా చర్చించారు. జిల్లాలో ప్రత్తి పండించిన రైతులంతా ఎటువంటి పరిస్థితిలోనూ నష్టపోకుండా చూడాలని జెసి ఆదేశించారు. ఈ సమావేశంలో మార్కెటింగ్ ఎడి బి.రవికుమార్, జిల్లా వ్యవసాయాధికారి విటి రామారావు, జిల్లా అగ్నిమాపకాధికారి బి.రామ్‌ప్రకాష్, లీగల్ మెట్రాలజీ అసిస్టెంట్ కంట్రోలర్ పివి రంగారెడ్డి, ఆర్‌టిఓ ఎవి రమణ, ఎస్‌బి ఇన్‌స్పెక్టర్ ఎవి లీలారావు తదితరులు పాల్గొన్నారు. ప్రత్తి కొనుగోలుపై రైతులకు అవగాహన కల్పించేందుకు రూపొందించిన కరపత్రాలను ఆవిష్కరించారు.

కొత్తపల్లి జలపాతం సుందరీకరణ పనులు వేగవంతం చేయండి

ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి అభిషేక్ ఆదేశం

జి మాడుగుల, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్:

కొత్తపల్లి జలపాతం సుందరీకరణ పనులు వేగంగా పూర్తి చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ ఆదేశించారు. బుధవారం కొత్తపల్లి జలపాతాన్ని ఆయన సందర్శించి అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తపల్లి జలపాతాన్ని పర్యాటకులను మరింత ఆకర్షించే విధంగా తీర్చిదిద్దాలన్నారు. కొత్తపల్లి జలపాతానికి ప్రధాని రహదారి నుండి నిర్మిస్తున్న సిసి రోడ్ల పనులను ఈ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా అంతర్గత విద్యుదీకరణ పనులు, ప్లాంటేషన్, పెయింటింగ్ పనులను త్వరితగ తినపూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఈ ఈ టి. కొండయ్య పడాల్, టూరిజం మేనేజర్ మురళి తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

: సిడిపిఓ నాగమణి

దత్తిరాజేరు, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్:

గర్భిణీలు, బాలింతలు, పౌష్టికాహారం తీసుకోవడం వలన సంపూర్ణ ఆరోగ్యం పొందగలుగుతారని సిడిపిఓ నాగమణి తెలిపారు. మండలంలోని కేకే వలస సెక్టార్ పరిధిలో ఎస్ చింతలవలస గ్రామంలో బుధవారం పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీ అనంతరం ఈమె మాట్లాడారు. చిరుధాన్యాలైన రాగులు సజ్జలు, జొన్నలు, అరికలు, సామెలు, ఆకుకూరలు, కాయగూరలు, పండ్లు మొదలగు వాటిని ఆహారంగా తీసుకోవడం వలన పౌష్టికాహార లోపాలను నివారవంచవచ్చు అన్నారు. ఫలితంగా రక్తహీనతను నివారించవచ్చని, అలాగే వ్యాధి నిరోధక శక్తి పెరిగి ఆరోగ్యంగా ఉండేందుకు దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ అపర్ణ రాణి, టీచర్ పతివాడ కృష్ణ, ఎల్ హెచ్ పి, ఏఎన్ఎం, మహిళా పోలీసు, పలువురు అంగనవాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

భీమిలి బార్ అసోసియేషన్‌కు 'లా బుక్స్' పంపిణీ చేసిన జడ్జిలు

భీమునిపట్నం, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్:

బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షులు పార్వతీశం, కార్యదర్శి సుధాకర్ మరియ న్యాయవాదుల సమక్షంలో పి. డి. ఎం. కోర్టు జడ్జి నాగేశ్వర్ రావు, 1వ ఏ.డి. ఎం. కోర్టు జడ్జి సౌజన్య మేడమ్ హాజరయి భీమిలీ బార్ అసోసియేషన్ కి కొత్తగా అమెండ్ అయిన కొత్త సెక్షన్స్ , న్యాయ వాదులకు అవసరమయిన లా బుక్స్, సుమారు ఇరవై అయిదు వేల రూపాయలు(25,000/-) విలువ గల,లా బుక్స్, డొనేట్ చేసినందుకు భీమిలీ బార్ అసోసియేషన్ సభ్యులు అందరూ కృతజ్ఞతలు తెలియచేసారు. జూనియర్ న్యాయవాదులు ఎవరైనా మేజిస్ట్రేట్ టెస్ట్ కి ప్రిపేర్ అయినట్టు అయితే, జూనియర్ న్యాయవాదులు కి కోచింగ్ మెటీరియల్. ఖర్చు కూడా జడ్జెస్ స్పాన్సర్ చేస్తామని హామీ ఇవ్వడం జరిగినది. న్యాయవాదులు అందరూ హర్షం వ్యక్తం చేసిరి.

విద్యార్థులలో అభ్యసన సామర్థ్యాలు పెంపొందాలి

– మండల విద్యాశాఖాధికారిణి ఎం. శివరాణి

భీమునపట్నం, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్:

రెండు రోజుల నుండి స్థానిక పొట్టి శ్రీరాములు మున్సిపల్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పాఠశాల సముదాయ సమావేశానికి విచ్చేసిన మండల విద్యాశాఖాధికారిణి1 ఎం.శివరాణి మాట్లాడుతూ ప్రతిఉపాధ్యాయుడు అంకితభావంతో కష్టపడుతూ పాఠశాల సమయంలో విద్యార్థులకు కనీస అభ్యసన స్థాయిలతోపాటు అభ్యసన సామర్థ్యాలు పెంపొందించాలని తెలియజేశారు. చేతిరాత, వెనుకబడిన విద్యార్థులు పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలియజేశారు. చక్కని బోధనాభ్యసన సామాగ్రినుపయోగించి విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలని తెలియ జేశారు. ఒకటవ, రెండవ తరగతి విద్యార్థుల తల్లులను పాఠశాలకు రప్పించి విద్యార్థులతో పాటు వారికి కూడా కృత్యాలను తెలియజేయాలని వివరించారు. ఉపాధ్యాయ కరదీపికలను ఉపయోగించి విద్యార్థులకు బోధించాలన్నారు. అవసరమైతే గ్రంథాలయాలను ఉపయోగించుకునేలా విద్యార్థులను సంసిద్ధులను చేయాలన్నారు. విద్యా ప్రవేశ్ కార్యక్రమాన్ని ప్రతి పాఠశాలలో 90 రోజులపాటు అమలు చేయాలన్నారు. దానికి సంబంధించిన డైరీ, కృత్యాలను జాగ్రత్తగా భద్రపరచాలన్నారు. ఇటీవల నిర్వహించబడిన అసెస్మెంట్ పరీక్ష పత్రాలను సరిదిద్ది మార్కులను ఆన్లైన్లో వేయాల న్నారు. పాఠశాలకు సక్రమంగా రాని విద్యార్థుల పట్ల శ్రద్ధ తీసుకొని ప్రోపగండ రిజిస్టర్ ఉపయోగించాలన్నారు. కాల నిర్ణయ పట్టిక ప్రకారం బోధన జరగాలన్నారు. పాఠశాల టాయిలెట్ కి సంబంధించి పాఠశాల నిర్వహణ కమిటీ, సచివాలయ ప్రతినిధుల ద్వారా పూర్తి చేయించాలన్నారు. పాఠశాలకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన డైట్ అధ్యాపకుడు సారిపల్లి త్రినాథరావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు నూతనంగా ఆలోచించి బోధన చేయాలన్నారు. పాఠ్యపుస్తకాలే ద్వారానే కాకుండా డిజిటల్ తరగతులు కూడా ఉపయోగించాలన్నారు. టీచ్ టూల్ అనేది ఉపాధ్యాయులకు ఎంతో విలువైన బోధనోపకరణం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ లు రెడ్డిపల్లి అప్పలరాజు, చప్పా అమర్నాథ్, పువ్వల శ్రీనివాస్, భీమునిపట్నం వివిధ పాఠశాలల అర్బన్ మరియు రూరల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా నిర్వహిస్తున్న విశ్వకర్మ జయంతి వేడుక

పాతపట్నం, సెప్టెంబర్ 18, మేజర్న్యూస్:

పాతపట్నం అమ్మవారి ఆలయ సమీపంలో రైల్వే గేటు దగ్గర (టింబర్ డిపో) కర్రల మెంట్ లో ఏర్పాటు చేసిన విరాట్ విశ్వకర్మ జయంతి నిర్వహించారు. ఉదయం గణపతి పూజ, స్వస్తి పుణ్యాహవచన, కంకణధారణ, అఖండ జ్యోతి ప్రజ్వలన, బ్రహ్మమహా కలశస్థాపన, గాయత్రి విశ్వకర్మ ఆవాహన బ్రహ్మ కలశ పూజా, పంచామృత అభిషేకం, విశ్వకర్మ మహాశాంతి హోరీమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాతపట్నం నియోజకవర్గ విశ్వబ్రాహ్మణ అధ్యక్షులు కొత్తపల్లి రవిబాబు ఆచారి,గేడ్డాపు ఈశ్వరరావు ఆచారి పొట్నూరు చలపతి ఆచారి, పొట్నూరు సురేష్ ఆచారి, ధమరసింగి కామరాజు ఆచారి, ధమరసింగి శంకర్ ఆచారి, గానుగల క్రీష్ణారావు ఆచారి,రాయల పాపారావు ఆచారి,తాళ భక్తుల వెంకటరమణ ఆచారి, లక్కోజి క్రీష్ణారావు ఆచారి, గానుగల రాజారావు ఆచారి భక్తులు పాల్గొన్నారు.

మృతి చెందిన ఆటో డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సాయం

పాతపట్నం, సెప్టెంబర్ 18, మేజర్న్యూస్:

పాతపట్నం శివశంకర్ కాలనీలో నివాసముంటున్న ఆటో డ్రైవర్ సంతు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ శ్రీకాకుళం ఓ ఆసుపత్రిలో మృతి చందాడు. అతనిది చాలా పేద పరిస్థితి కావడంతో ఆ కుటుంబానికి శ్రీ నీలమణి దుర్గ ట్యాక్సీ యూనియన్ అసోసియేషన్ వారు 4,400 రూపాయలు కలెక్షన్ చేసి మృతి చెందిన సంతు కుటుంబానికి మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ట్యాక్సీ యూనియన్ వారు మాట్లాడుతూ ఇంకెవరైనా దాతలు ముందుకు వచ్చి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.

నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన సిరిపురం

పాతపట్నం, సెప్టెంబర్ 18, మేజర్న్యూస్:

శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో రెడ్ క్రాస్ సమస్త ఆధ్వర్యంలో మోడీ జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు, అనంతరం ఉమామహేశ్వర ఆలయంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ పేరున అర్చన, అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిరిపురం పాల్గొన్నారు. అనంతరం పాతపట్నం మండల కేంద్రంలో భారత ప్రధాని నరేంద్ర దామోదర్ దాస్ మోడీ జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా పాతపట్నం నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ నాయకులు సిరిపురం తేజేశ్వరరావు కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. భారత ప్రధాని నరేంద్ర మోడీకి శుభాకాంక్షలు తెలియజేస్తూ కేక్ ను కట్ చేసి ఐదు మండలాల బిజెపి నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. దేశం కోసం ధర్మం కోసం అలుపెరగని నాయకుడు విశ్వ గురువుగా పిలవబడే నరేంద్ర మోడీ పిలుపుమేరకు భారతీయ జనతా పార్టీలో విశేషంగా ప్రజలు సభ్యత్వం తీసుకోవాలని సిరిపురం కోరారు, అనంతరం పాతపట్నం మండల కేంద్రంలో ఆసుపత్రిలో రోగులకు మోడీ జన్మదిన సందర్భంగా పండ్లను పంచారు. ఆసుపత్రి ఆవరణంలో మోడీ పేరున మొక్కలను నాటారు. ఉత్కలాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ నీలమణి దుర్గమ్మ వారు ఆలయంలో నరేంద్ర మోడీ పేరుపైన అర్చన చేయించి ప్రత్యేక పూజలు సిరిపురం చేయించారు. హిరమండలం మండలంలో సత్యసాయి వృద్ధాశ్రమంలో వృద్ధులకు మోడీ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి పండ్లను పంచారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు సిరిపురం తేజేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు తాడేలా భూపతి, జిల్లా కార్యవర్గ సభ్యులు విప్రసాదరావు, కొత్తూరు మండల అధ్యక్షులు సిహెచ్ నరసింహమూర్తి, బూరాడ భాస్కరరావు, బడియాల బాబురావు, ఆసూరి ఉమామహేశ్వరరావు, హిరమండలం మండల అధ్యక్షులు ధర్మారావు, రవి వర్మ, సూర్యనారాయణ, పడాల షణ్ముఖరావు, ఐదు మండలాల బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎంఎల్ఏ పిలుపు మేరకు వరద బాధితులకు

విరాళాలు ఇచ్చిన సెంట్రల్ ఆర్మ్డ్ పోలీస్ ఫోర్సెస్ జవాన్లు

బొబ్బిలి, సెప్టెంబర్18, మేజర్న్యూస్:

బొబ్బిలి ఎంఎల్ఏ ఆర్ వి ఎస్ కె కె రంగారావు(బేబీ నాయన)ఇచ్చిన పిలుపు మేరకు విజయవాడ వరద బాధితుల సహాయార్థం విరాళాలు అందజేశారు. బొబ్బిలి నియోజక వర్గ సెంట్రల్ఆర్మ్డ్ పోలీస్ ఫోర్సెస్ మాజీ సర్వీస్ చేస్తున్న జవాన్లు తమ వంతుగా విరాళాలు సేకరించి సి ఎం రిలీఫ్ ఫండ్ కు పంపేందుకు బేబీ నాయన కి చెక్ రూపంలో ఎక్స్ లిసి ఎ పి ఎఫ్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా సెక్రెటరీ రాజశేఖర్ కాళ్ల, ఆర్గనైజర్ పి హెచ్ వెంకట రావు అందజేయడం జరిగింది. వరద బాధితులకు విరాళాలు కోరుకొండ అప్పారావు బీఎస్ఎఫ్ హెడ్ కానిస్టేబుల్,బొబ్బిలి రూ.1000. రెడ్డి శ్రీనివాసరావు బీఎస్ఎఫ్ హెడ్ కానిస్టేబుల్,బొబ్బిలి రూ.1000. ఎం. సత్యనారాయణ సి ఆర్ పి ఎఫ్ హెడ్ కానిస్టేబుల్,బొబ్బిలి రూ.1000, ఎస్. మోహన్ కృష్ణ కానిస్టేబుల్ సి ఆర్ పి ఎఫ్ పిరిడి రూ. 500, ఎల్.సూర్యనారాయణ .1000 వారణాసి శ్రీనివాసరావు ఎక్స్బియస్ఎఫ్ హెడ్ కానిస్టేబుల్, బొబ్బిలి1000, అమర సత్యన్నారాయణ ఎక్స్ బి యస్ ఎఫ్ హెడ్ కానిస్టేబుల్,బొబ్బిలి1000. ఎన్ పి రావు ఏ ఎస్ ఐ బి ఎస్ ఎఫ్ బొబ్బిలి 1000, రవి బి యస్ ఎఫ్ హెడ్ కానిస్టేబుల్,బొబ్బిలి.500. బి.లోకేశ్వర్ రావు బి ఎస్ ఎఫ్ కానిస్టేబుల్ సీతానగరం .500 ,ఎ.భాస్కర్ రావు ఐ టి బి పి కానిస్టేబుల్ .500,వజ్జి చిన్ని కృష్ణ హెడ్ కానిస్టేబుల్, ఏస్ ఎస్ బి బొబ్బిలి.500 13. చప్ప అప్పల స్వామి కానిస్టేబుల్ సి ఆర్ పి ఎఫ్ భీమవరం బొబ్బిలి. 500, తుమ్మల సత్యం ముగడ బి ఎస్ ఎఫ్ హెడ్ కానిస్టేబుల్ గ్రామం,బొబ్బిలి 500, చల్ల అప్పలనాయుడు, హెడ్ కానిస్టేబుల్ సి ఐ ఎస్ ఎఫ్ ,ముగడ, బొబ్బిలి.500 పి. వేణుగోపాల్ నాయుడు బి ఎస్ ఎఫ్ హెడ్ 555 1000 విరాళాలు ఎమ్మెల్యే బేబినాయనకు అందజేశారు.

అంధకారంలో సంతబొమ్మాళి

అధికారులు స్థానికంగా ఉండక పోవడమే ప్రధాన సమస్య

సంతబొమ్మాళి, సెప్టెంబర్ 18, మేజర్న్యూస్:

మండల కేంద్రం దాదాపు రెండు గంటలు పాటు అంధకారం లో ఉంది. సాయంత్రం 7గంటల నుంచి దాదాపు 9గంటల వరకు మండల కేంద్రం లో వినియోగదారుల విద్యుత్సం సరఫరా లేక నానా అవస్థలుపడ్డారు. మండల కేంద్రంలో విద్యుత్ శాఖ అధికారులు స్థానికంగా ఉండక పోవడం తో తరచూ మండల కేంద్రానికి ఈ పరిస్థితి దాపురిస్తుందని పలువురు వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షం పడి నప్పుడు పవర్ సప్లై ఆపడం అనవయితీ వస్తున్న ప్పటికీ వర్షం లేనప్పుడు కూడా పవర్ ఆపడం ఏంటని పలువురు వినియోగదారుల ప్రశ్నస్తున్నారు. పవర్ ఎందుకు పోయిందని సంతబొమ్మాళి మండలం ఎలక్ట్రికల్ ఇంజనీర్ కు వార్త రిపోర్టర్ పలుమార్లు ఫోన్ చేసినప్పటికి ఆయన ఫోన్ రింగ్ అవుతున్నా మాట్లాడే ప్రయత్నం చేయలేదు. సంతబొమ్మాళి మండల కేంద్రం లో తరచూ ఈ సమస్య వస్తున్న అధికారులలో చలనం లేదనే విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. ఇక్కడ పనిచేస్తున్న విద్యుత్ శాఖ అధికారులు ఏ ఈ కేడర్ నుంచి కింద స్థాయి వరకు మండల కేంద్రం లో ఎవరూ లేకపోవడం మే ఈ పరిస్థితి కి కారణమని సంతబొమ్మాళి వినియోగదారుల ఆరోపిస్తున్నారు.ఇక నైనా సిబ్బందిలో మార్పు రాకుంటే సబ్ స్టేషన్ ముట్టడిచేస్తామని స్థానిక వినియోగదారులు హెచ్చరించారు.

భరణికంలో ఘనంగా అన్న సమరాధన కార్యక్రమం

పరవాడ, సెప్టెంబర్ 18, మేజర్న్యూస్:

మండలంలో గల భరణికం గ్రామంలో గ్రామ సచివాలయం వద్ద ఏర్పాటుచేసిన వినాయకుని ఉత్సవాల్లో భాగంగా బుధవారం మధ్యాహ్నం బాల గణపతి యూత్ సభ్యుల ఆధ్వర్యంలో భక్తుల సహాయార్థం అన్న సమరాధన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు హాజరై స్వామివారి ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమాన్ని ముందుగా గ్రామ పెద్దలు చేతుల మీదగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ బొండా తాతారావు,పెదిశెట్టి సత్యారావు,దాట్ల గణేశ్ రాజు, ఫెదిశెట్టి రామారావు, బొండా నాని, పెదిశెట్టి వెంకట సత్యారావు, పేదిరెడ్ల శ్రీనివాసరావు, నేతల సోమేష్, ప్రగడ అప్పలరాజు పాల్గొని సహాయ సహకారాలు అందించారని యూత్ సభ్యులు పేర్కొన్నారు.

సంపూర్ణ ఆరోగ్యం కోసం పౌష్టికాహారం ఎంతో మేలు

సీడిపివో అనంతలక్ష్మి

మక్కువ, సెప్టెంబర్ 18, మేజర్న్యూస్:

గర్భిణీలు, బాలింతలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టికాహారం ఎంతో మేలని ఐసీడియస్ ప్రాజెక్ట్ అధికారిని యన్ అనంతలక్ష్మి అన్నారు. మండలంలోని మార్కొండపుట్టి గ్రామ పంచాయతీ అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహార మాసోత్సవాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలకు శ్రీమంతాలను కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా సీడిపివో గర్భిణీల, బాలింతల ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. పండ్లు, ఆకుకూరలు, చిరుదానాలు, కూరగాయలు క్రమం తప్పకుండా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు, అంగన్వాడీ సిబ్బంది, గర్భిణీలు, బాలింతలు, పాల్గొన్నారు.

ఎస్సైకు శుభాకాంక్షలు తెలిపిన రాజకీయనేతలు

రావికమతం, సెప్టెంబర్ 18, మేజర్న్యూస్:

రావికమతం పోలీస్ స్టేషన్ నూతన ఎస్సై గా ఇటీవల పదవి బాధ్యతలు చేపట్టిన రఘువర్మకు బుధవారం మండలంలోని వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నేతలు శుభాకాంక్షలు తెలిపారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రాజాన కొండనాయుడు ఆధ్వర్యంలో టిడిపి క్రియాశీలక కార్యకర్తలు, మండల వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షుడు ముక్కా మహాలక్ష్మి నాయుడు ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి నేతలు, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ గల్లా రాజేశ్వరరావు ఆధ్వర్యం లో ఈ పార్టీ కార్యకర్తలు ఎస్సై రఘు వర్మ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతలు కు విఘాతం కలగకుండా అన్ని రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని కోరారు.

యువతి అదృశ్యం.. తండ్రి ఫిర్యాదు..

నరసన్నపేట, సెప్టెంబర్ 18, మేజర్న్యూస్:

నరసన్నపేట పట్టణానికి చెందిన కోరాడ సర్వేశ్వరరావు కుమార్తె లిల్లీ (22) ఈనెల 15వ తేదీ నుండి కనిపించడం లేదని నరసన్నపేట పోలీసులకు సర్వేశ్వరరావు ఫిర్యాదు చేశారు. తమ కుమార్తె స్థానికంగా ఓ బట్టల దుకాణంలో పనిచేస్తూ ప్రతిరోజు ఇంటి నుండి షాప్ కు వెళ్లి తిరిగి వచ్చేదని, 15న వెళ్లిన లిల్లీ ఇంటికి తిరిగి రాలేదని,తమ కుమార్తె ఆచూకీ పోలీసులు కనిపెట్టాలని సర్వేశ్వరరావు నరసన్నపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సిహెచ్. దుర్గాప్రసాద్ తెలియజేశారు.

ఉపాధి హామీ పనులు ప్రారంభించాలి

మెలియాపుట్టి, సెప్టెంబర్ 18, మేజర్న్యూస్:

అన్ని గ్రామ పంచాయతీలలో ఉపాధి హామీ పనులు ప్రారంభించాలని మెలియాపుట్టి ఎంపీడీవో పి. చంద్ర కుమారి అన్నారు. బుధవారం స్థానిక ఉపాధి కార్యాలయంలో క్షేత్ర, సాంకేతిక స్థాయి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ డిమాండ్, అలాట్మెంట్ ఇచ్చి ప్రజలకు పనులలోకి తీసుకురావాలని ,వ్యవసాయ పనులు లేనివారికి ఉపాధి పనులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి ఏపీవో రవి, ఈసీ ఆదినారాయణ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీరామ్ చాణుక్య, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

యాసిడ్ తాగి ఒకరు ఆత్మహత్య

రామభద్రపురం, సెప్టెంబర్ 18, మేజర్న్యూస్:

మండల కేంద్రంలో వసంత వీధికి చెందిన పూడి చంద్ర శేఖర్ 38సంవత్సరాలు యాసి డ్ తాగి ఆత్మహత్య చేసుకున్నా దని పోలీసులు తెలిపారు ఇత ను గత కొన్ని రోజులుగా పిటి ప్స్ వ్యాధితో బాధపడుతున్నా దని దీనితో మానసికవేదన గురై ఈ నెల 17న బాత్రూంకు వాడే యాసిడ్ తాగడంతో ఇతను హుటా హుటానా బాగుంది కమ్యూనిటీ హెల్త్ ఆసుపత్రికి తరలించి అక్కడ నుంచి మెరుగైన వైద్య కోసం విశాఖపట్నం కేజీహెచ్ కు తరలించారని తెలిపారు అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందారని తెలిపారు మృతికి భార్య రాజేశ్వరి కుమార్తె దీపిక కుమారుడు మోక్షిత్ ఉన్నారని మృతులు తమ్ముడు పూడి రామకృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని తెలిపారు.

అథ్లెటిక్ పోటీలకు ఎంపికైన కోసమాల కుర్రాడు

మెలియాపుట్టి, సెప్టెంబర్ 18, మేజర్న్యూస్:

శ్రీకాకుళం జిల్లా మెళియాపుట్టి మండలం కోసమాల గ్రామానికి చెందిన బూరగాపు పూర్ణచంద్రరావు బంగారు పతకం సాధించాడు.ఈనెల 14వ తేదీన నల్గొండలో జరిగిన సీబీఎస్ఈ క్లస్టర్ సెవెన్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ అథ్లెటిక్ పోటీలకు షాట్ పుట్ విభాగంలో బంగారు పతకం సాధించాడని బుధవారం కోసమాల జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యా యులు తెలియజేశారు. వచ్చే నెలలో 6,10 తేదీల్లో ఉత్తర ప్రదేశ్ లో జరిగే ఈకాస్ జాతీయ స్థాయి పోటీలో పూర్ణచందర్రావు పాల్గొనున్నారని ఉపాధ్యాయులు వెల్లడించారు. ఈయనకు ఉపాధ్యాయులు ,గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

కామర్స్ పోస్టుకు ధరఖాస్తులు ఆహ్వానం

కోటబొమ్మాళి, సెప్టెంబర్ 18, మేజర్న్యూస్:

స్థానిక ప్రభుత్వ కళాశాలలో ఖాళీగా ఉన్న కామర్స్ ఉపాధ్యాయ పోస్టుకు అర్హత కలిగిన నిరుద్యోగులు ఈనెల 19వ తేదీలోగా ధరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ టి. సంతోషి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోస్టుకు ఎం.కాం.లో 60శాతం ఉత్తీర్ణత సాధించినవారు పీజీ, డిగ్రీ, ఇంటర్, పదివతరగతి, కులధృవీకరణ ఇన్కం సర్టిఫికేట్లు తో పాటు ఆధార్ కార్డు, పాస్ పోర్ట్ ఫోటోలు రెండు పట్టుకొని ఈనెల 19వ తేదీలోగా స్థానిక జూనియర్ కళాశాలకు అందజేయాలని అమె తెలిపారు. ఈ ఎంపికకు సంబం దించిన ఇంటర్వు ఈనెల 21వ తేదీనా డివిఈవో కార్యాలయం శ్రీకాకుళం నందు నిర్వహించటం జరుగుతుందని అమె వివరించారు.

అక్రమ నిర్మాణం...అధికారులు, నాయకుల సహకారం

-64వ వార్డులో సచివాలయం కూత వేటు దూరంలోనే భూ కబ్జా- ప్రైవేటు చేతుల్లోకి ప్రభుత్వ స్థలం- కబ్జాకు కొమ్ముకాస్తున్న జీవీఎంసీ,కార్పొరేషన్ అధికారులు- తక్షణమే కమిషనర్ విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలి

గాజువాక, సెప్టెంబర్ 18, మేజర్న్యూస్:

పెదగంట్యాడ మండలం గాజువాక జోనల్ కార్యాలయం పరిధి 64వ వార్డులో ప్రభుత్వ స్థలంలో నిర్మాణాలు జరుగుతున్నా ప్లానింగ్ అధికారుల కళ్లకు కనబడకపోవడం విశేషం. సుమారు 50 లక్షలు విలువ చేసే సర్కారు భూమిని లక్షణంగా నిర్మాణం చేపడుతున్నా అటువైపు వెళ్లేందుకు నిరాకరించడానికి ఖరీదు ఎంత అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. గ్రేటర్ విశాఖకు రావాల్సిన ఆదాయాన్ని గండికొడుతూ ప్రత్యామ్నాయ ఆదాయాలు వెతుక్కుంటూ కన్న తల్లికి సున్నం పెట్టేలా అధికారుల వ్యవహారశ్కెలి కనబడుతుంది. అవినీతిలో పేరుకుపోతున్న ప్లానింగ్ విభాగాన్ని గాడిలో పెట్టాల్సిన ఉన్నతాధికారులు సైతం మిన్నకుండడంతో వాటాలు పై వరకు అందుతున్నాయా అన్న సందేహాలు తలెత్తుతున్నాయి. పేదవాడు 30 గజాల్లో షెడ్డు వేస్తే నేలమట్టం చేసే అధికారులు ప్రభుత్వ స్థలంలో ఎటువంటి అనుమతులు లేకుండా బహిరంగంగా మూడు భారీ నిర్మాణాలు కొనసాగిస్తున్నా అధికారుల కళ్లకు కనబడకపోవడం విశేషం. అక్రమ నిర్మాణాలను సక్రమం చేసేందుకు సహకరిస్తున్న అధికారులు పనితీరు పలువుర్ని ఆశ్చర్యానికి గురిచేస్తోంది. లక్షాలాది రూపాయలు వేతనాల రూపంలో తీసుకుంటూ ప్రభుత్వ ఆదాయానికే గండికొడుతున్న అధికార వ్యవహారశ్కెలిని ఉన్నతాధికారులే మిన్నకుంటే ఆ వ్యవస్థ గాడిలో పడేదెప్పుడని పలువురు ప్రశ్నిస్తున్నారు. అవినీతి నిర్మూలించే అవినీతి నిరోదకశాఖ అధికారులు దృష్టిసారించకపోవడంతో ప్లానింగ్లో రోజురోజుకి అవినీతి పేరుకుపోతుంది. ఇప్పటికైనా గాజువాక, టౌన్ప్లానింగ్ విభాగంలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై విచారణ జరిపించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

పరవాడ మండలంలో శిథిల రోడ్లకు రిపేర్లు లేవా

-సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులుగణి శెట్టి

పరవాడ, సెప్టెంబర్ 18, మేజర్న్యూస్:

మండలంలో శిథిలావస్థలో ఉన్న రోడ్లు నిర్మాణ పనులు చేయాలని పరవాడ ఎలమంచిలి మెయిన్ రోడ్ పై బుధవారం సిఐటియు, పరవాడ వర్తక సంఘం ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ ఎలమంచిలి పరవాడ రోడ్డు శిథిలమై ఉండటం వలన అనేక ప్రమాదాలు జరిగి మరణిస్తు న్నారని, తీవ్ర గాయాల గురవుతున్నారని వాహన రాకపోకల సమయంలో భారీ ఎత్తున దూళి ఏగిసిపడుతుందని ఆర్ అండ్ బి అధికారులు వెంటనే ఈ రోడ్ నిర్మాణ పనులు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్టిపిసి, ఫార్మాసిటీ, అచ్చుతాపురం ఎస్సీ జెడ్, వెళ్లే వాహనాలు భారీ సంఖ్యలో ఉంటుందని ఇలాంటి ముఖ్యమైన రోడ్డు నిర్మాణ పనులు అధికారులు నిర్లక్ష్యం చేయడం మంచి పద్ధతి కాదన్నారు. రోడ్ నిర్మాణ పనులు చేపట్టకపోతే భారీ ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలోగండి శ్రీనివాసరావు, బి గోపి, బండారు.అప్పారావు, సిహెచ్ సన్యాసిరావు, శ్రీను, జగన్, తదితరులు పాల్గొన్నారు

రేఖవానిపాలెంలో వినాయకుని అనుపోత్సవం

పరవాడ, సెప్టెంబర్ 18, మేజర్న్యూస్:

మండలంలో గల రావాడ పంచాయతీ శివారు రేఖవానిపాలెం గ్రామం లో సిద్ధి వినాయక నిమజ్జనం చాలా అంగ రంగ వైభవంగా జరిగింది. అన్న సంతర్పణ కార్యక్రమం మరియు సంస్కృతి కార్యక్రమాలు వైభవముగా జరిగాయి.వినాయకుడు దగ్గర లడ్డూ వేలం 18500 రూపాయలకు మోటురు అప్పారావు పాడుకున్నారు. ఈ లడ్డూ ను వియ్యపు చిన్నా (మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు),చేతులు మీదుగా అంద చేయడం జరిగింది.భారీ మందుగుండు సామాగ్రి, డ్యాన్స్ లు తో భారీ ఊరేగింపు తో నిమజ్జనం కార్యక్రమం ను నిర్వహించారు.ఈ కార్యక్రమం లో రేఖా రామారావు, రేఖా సత్యన్నారాయణ, రేఖా శ్రీనివాస్, రేఖా శివ, కోర్నీ కృష్ణ,పాతరపల్లి రమణ, రేఖవానిపాలెం యువత మహిళలు ప్రజలు పాల్గొన్నారు.

సింహాద్రి ఎన్టీపీసీ రైల్వే గేట్ సమీపంలో చిరుతపులి కలకలం

పరవాడ, సెప్టెంబర్ 18, మేజర్న్యూస్:

సింహాద్రి ఎన్టీపీసీ రైల్వే గేటు సమీపంలో చిరుత పులి తిరుగుతుంది అంటూ బుధవారం ఉదయం వచ్చిన వార్త ఉద్యోగులను కలవరబెట్టింది. మంగళవారం రాత్రి సింహాద్రి ఎన్టీపీసీ కి బొగ్గు తీసుకొస్తున్న గూడ్స్ ట్రైన్ లోకో పైలట్ సమీపంలో ఉన్న సిఐఎస్ఎఫ్ సిబ్బందిని చిరుత పులి ఎన్ టి పి సి రైల్వే గేట్ సమీపంలో తనకు కనిపించిందని అంటూ చెప్పినట్లు దీంతో సి ఐ ఏ ఎస్ ఎఫ్ సిబ్బంది రాత్రిపూట ఎన్టిపిసి రైల్వే గేట్ ప్రాంతంలో విధులు నిర్వహించే ఉద్యోగులు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరికలు జారీ చేశారని అక్కడి ఉద్యోగులు అంటున్నారు. అలాగే సమీప గ్రామాలైన కలపాక స్వయంవరం తదితర గ్రామాల్లో ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని పలువురు సూచిస్తున్నారు.

ఇటుక బట్టీ వద్ద వాగులో

వ్యక్తి మృతికి విద్యుత్ షాక్ కారణం కాదు

-ఏపీ ఈపీడీసీఎల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రకటన

అనకాపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 18 ,మేజర్న్యూస్:

మునగపాక మండలంలో ఇటుక బట్టీల్లో అక్రమ విద్యుత్ కోసం ప్రయత్నిస్తున్న యువకుడు మృతి చెందాడని వచ్చిన వార్తలకు ఏపీ ఈపీడీసీఎల్ లంకెలపాలెం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బుధవారం ఒక ప్రకటనలో వివరణ ఇచ్చారు. తమ సెక్షన్ పరిధిలో గల మునగపాక మండలంలో ఉన్న ఇటుక బట్టీకి 2019వ సంవత్సరంలోనే విద్యుత్ కనెక్షన్ మీటర్ ఇచ్చారని అక్కడ అక్రమ విద్యుత్ కనెక్షన్లు లేవని తాము నిర్ధారించామని అన్నారు. కాలువ గట్టు దాటుతున్న యువకుడు ప్రమాదవశాస్తు మృతి చెందితే విద్యుత్ షాక్ కారణంగానే మృతి చెందాడని అక్కడ ఉన్నవారు తమకు తెలిపారని అన్నారు. సిబ్బంది తాము ప్రమాదం జరిగిన ప్రదేశం పరిశీలించి యువకుడు మృతికి విద్యుత్ శాఖ కాదని తాము నిర్ధారించామని తెలిపారు.

జిల్లాలో రెండవ రోజు

స్వచ్ఛత హి సేవా 2024 కార్యక్రమాన్ని వేడుకగా నిర్వహణ

-జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్

అనకాపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 18, మేజర్న్యూస్:

స్వచ్ఛత హి సేవా స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతోపాటు జిల్లాను పరిశుభ్రంగా ఉంచవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అన్నారు. స్వచ్ఛత హి సేవ - 2024లో భాగంగా రెండవ రోజు జిల్లాలో గల 24 మండలాల్లో స్వచ్ఛత హి సేవ కార్యక్రమాలు చేపట్టినట్లుగా కలెక్టర్ తెలిపారు. మండలాల్లో స్కూళ్లు పరిసర ప్రాంతాలను పరిశుభ్రం చేయడంతోపాటు, గ్రామాలను పరిశుభ్రం చేయడం, గ్రామాలలో ప్రజలు మానవహారం గా ఏర్పడి ప్రతిజ్ఞ చేయడం వంటి కార్యక్రమాలు నిర్వహించారని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా గ్రామాల్లో ప్రజలు చీపురు చేతపట్టి రోడ్ల శుభ్రం చేయడంతో పాటు కాలువను శుభ్రం చేయడం వంటి కార్యక్రమాలు నిర్వహించినట్లుగా తెలిపారు.

ప్రభుత్వ భూముల ఆక్రమణల్ని అరికట్టండి

అరకులోయ ఎమ్మెల్యే రేగం ఆదేశం

అరకులోయ, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్:

తన నియోజకవర్గం పరిధిలో జోరుగా సాగుతున్న ప్రభుత్వ భూముల ఆక్రమణలను వెంటనే అరికట్టాలని అధికారులను అరకులోయ నియోజకవర్గ శాసనసభ్యుడు రేగం.మత్స్యలింగం ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ పూర్వపు సమావేశ మందిరంలో మండల పాలకవర్గ సభ్యుల సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే పాలకవర్గ సభ్యులు,అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ భూములను కాపాడుకోకపోతే అందరి భవిష్యత్తు అంధకారమవుతుందన్నారు. ప్రభుత్వ ఉన్నతాధికారులు చూసి చూడనట్టుగా పట్టి పట్టనట్టుగా వ్యవహరిస్తుండడంతో రోజురోజుకు ఆక్రమణాల జోరు పెరిగిపోతోందని ఆయన చెప్పారు.అరకులోయ,పద్మాపురం,అరుకు, ఎండపల్లి వలస తదితర ప్రాంతాల్లో అనర్హులైన గిరిజనేతరులు సర్కారు భూములను గుట్టు చప్పుడు కాకుండా ఆక్రమించుకుంటుంటే ప్రభుత్వ అధికార యంత్రాంగం చోద్యం చూస్తోందని ఆయన విమర్శించారు. కొంతమంది గిరిజనేతరులు ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని దర్జాగా పట్టపగలు పక్కా భవనాల నిర్మాణం చేపడుతుండగా, మరికొందరు ప్రభుత్వ భూములను విక్రయించి సొమ్ము చేసుకొని లాభ పడుతున్నారన్నారు.ఈ ప్రాంతంలో ఇటీవల కాలంలో ఈ తరహా సంఘటనలు కో కొల్లలుగా చోటు చేసుకున్నాయని,ఈ నేపథ్యంలో రాబోయే రోజుల్లో గిరిజనులకు అన్యాయం జరగకూడదన్న ఉద్దేశంతో ప్రభుత్వ భూములు పరులపాలు కాకుండా తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్టు ఆయన తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా అడ్డుపడుపు లేకుండా ప్రభుత్వ భూముల ఆక్రమణలు జరిగినట్టు తన దృష్టికి వచ్చిందని ఆయన చెప్పారు. అరకులోయ పర్యాటక కేంద్రంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరామన్నారు. అరకులోయ ప్రముఖ పర్యాటక కేంద్రం కావడంతో ఇక్కడ వేలాది వాహనాలు వచ్చిపోతుంటాయని, దీంతో ట్రాఫిక్ సమస్య పట్టిపీడిస్తోందని ఆయన తెలిపారు. అరకులోయ ఫుట్ పాతలపై ఉన్న దుకాణాలను వెంటనే తొలగించాలని రెవిన్యూ, పంచాయతీ, పోలీస్ శాఖల అధికారులకు విజ్ఞప్తి చేసినట్టు ఆయన చెప్పారు. ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న అక్రమ దుకాణాలు తొలగించి పాదచరులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఎమ్మెల్యే రేగం.మత్స్యలింగం అన్నారు.స్థానిక ఎంపీపీ రంజపల్లి.ఉషారాణి అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో స్థానిక ఎంపీడీవో చీపురు పల్లి.వెంకటేష్ మాట్లాడుతూ ఎంపీటీసీలు,సర్పంచులు సభ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. మండల జెడ్పిటిసి శెట్టి. రోషిణి మాట్లాడుతూ పాఠశాలలు,కళాశాలల్లో విద్యనభ్యసిస్తున్న గిరిజన విద్యార్థులు గంజాయి పై మొగ్గు చూపకుండా పోలీసులు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. తల్లిదండ్రులకు దూరంగా ఉంటూ చదువుకోవడానికి వచ్చిన గిరిజన విద్యార్థులు గంజాయికి బానిస అవుతూ తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆమె చెప్పారు.అరకులోయ పర్యాటక కేంద్రం అభివృద్ధికి,పరిసరాల పరిశుభ్రతకు అవసరమైన నిధులు సమకూర్చాలని ఎమ్మెల్యే, జడ్పిటిసి, ఎంపీడీవోలను పెదలబుడు మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి.దాసుబాబు కోరారు. తమ పంచాయతీకి పర్యాటకాభివృద్ధి సంస్థ పన్నుల రూపేణా బకాయి పడ్డ కోటి 86 లక్షల రూపాయలు మంజూరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేకు సర్పంచ్ విజ్ఞప్తి చేశారు. ఎంపీటీసీలు దురియా.ఆనంద్ కుమార్,ఎల్బి.భీమరాజు, మాదల, సుంకరమెట్ట, గన్నెల,బొండం, బస్కీ సర్పంచులు శ్రీనివాసరావు,చినబాబు, బొజ్జయ్య,దురియా.భాస్కరరావు, పాడి రమేష్ పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ రామన్న,ఎంఈఓ వంతల.త్రినాధరావు, వెలుగు ఏరియా కోఆర్డినేటర్ కృష్ణారావు, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో జె.జగదీశ్వరరావు, ఈవోపీఆర్డి వెంకట్రావు, ఐసిడిఎస్ పిఓ శారద, పలువురు అధికారులు, గిరిజన ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన సదస్సు

ట్రాఫిక్ ఎస్ఐ సుధాకర్

శ్రీకాకుళం, సెప్టెంబరు 18, మేజర్‌న్యూస్:

ట్రాఫిక్ నిబంధనలను విద్యార్థులు తప్పనిసరిగా తెలుసుకోవాలని ట్రాఫిక్ ఎస్ఐ సుధాకర్ పేర్కొన్నారు. నగరంలోని సాయికృష్ణ జూనియర్ కళాశాలలో మైనర్ డ్రైవింగ్, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సుధాకర్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలను మైనర్లు డ్రైవింగ్ చేయడం చట్టరీత్యా నేరమన్నారు. కేసులు నమోదైతే విద్యార్థుల భవిష్యత్తు అంధ కారం అవుతుందన్నారు. మైనర్లు డ్రైవింగ్ కారణంగా అవతలి వారు కూడా ప్రమాదాల బారిన పడుతున్నారని చెప్పారు. విద్యార్థులకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై చర్య లుంటాయని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని, వాహనాలకు సంబంధించిన పత్రాలు తప్పనిసరిగా ఉండాలన్నారు. రోడ్లుపై ప్రయాణించేట ప్పుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే సీసీ కెమెరాల్లో నమోదవుతుందన్నారు. తద్వారా చర్యలు ఉంటాయన్నారు.

రైతుల కష్టాలు చూసి సీఎం న్యాయం చేయాలి

లక్కవరపుకోట, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్:

రాష్ట్రములో వున్నా చిన్న సన్నకారు కౌలు రైతుల కష్టాలు చూసి వారికీ తగిన న్యాయము చేయాలంటు రైతు సంగం నాయకులూ రైతులు సీఎం చంద్రబాబుకి విజ్ఞప్తి చేసారు బుధవారము ఎల్ కోట రామాలయం వద్ద జిల్లా రైతుకూలీ సంగం నాయకులూ గాడి అప్పారావు ఆధ్వర్యములో రైతులు సమావేశం అయ్యారు వీరు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు ప్రభుత్వము దృష్టికి తీసుకు వెళ్లేందుకు నిర్ణయించి సీఎంకి సమస్యలను వినతి పత్రములో పొందుపరిచారు రైతులకు పెట్టుబడి సాయం క్రింద ఇస్తామన్న 20 వేలు వెంటనే అందించాలీ అని 2023 క్రరీఫ్ రబీ సమయములో ప్రకృతి వైపరీత్యాలు కరువు వలన నష్టపోయిన రైతులకు ప్రభుత్వము పంటల భీమా క్రింద ఇవ్వవలసిన పరిహారము అందజేయాలని వ్యావ సాయ మోటర్లకు మీటర్లు వద్దు అని జి ఓ 22 ను రద్దు చేయాలనీ జిల్లాలో వున్న సాగునీటి ప్రాజెక్టులకు నిధులు మంజూరు చేయాలనీ కౌలు దారులకు భూ యజమానుల సంతకముతో సంబంధం లేకుండా కౌలు కార్డులు మంజూరు చేయాలని వారు కోరుతూ సచివాలయ అధికారులకు వినతి పత్రం అందజేశారు తమ సమస్యలు సీఎం కి చేరేలా చూడాలని విజ్ఞప్తి చేసారు ఈ కార్యక్రమము లో రైతులు ట్రాక్టర్ చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

ఊటపల్లి వద్ద 15 కిలోల గంజాయి పట్టివేత.!

మాటు వేసి పట్టుకున్న ఎస్సై లోకేశ్వరరావు- ఎస్పీ ప్రశంసలు అందుకున్న ఎస్సై లోకేశ్వర రావు

మెరకముడిదాం, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్:

మెరకముడిదాం మండలం లో గంజాయి పట్టు పడడంతో మండల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. గంజాయి కల్చర్ మెరకముడిదాం మండలం వరకూ పాకడంతో, పోలీసులు గట్టి నిఘా పెట్టారు. అపరిచిత వ్యక్తుల సమాచారం ఇవ్వాలని ప్రజాలును కోరారు. బుద వారం ఉదయం 10 గంటల సమయంలో బుదరయవ లస ఇన్చార్జి సబ్ ఇన్స్పెక్టర్ బి. లోకేశ్వర రావు, వారి సిబ్బంది ఊటపల్లి- గాదెలమర్రివలస జక్షన్ లోమాటు వేసి చాకచక్యంగా అక్రమంగా గంజాయిని తరలిస్తున్న 6 గురు వ్యక్తులను మాటు వేసి పట్టుకున్నారు. వీరిలో ఒక మైనర్ కూడా ఉన్నారు. వీరి వద్ద నుండి 15 కేజీలు వరకూ గంజాయిని స్వాధీ నం చేసుకున్నారు. దీనితో పాటు 3 సెల్ ఫోన్లు, ఒక మోటార్ బైక్, ఒక ఆటో పట్టు బడ్డాయి. పట్టు పడిన వ్యక్తులు పేర్లును బొబ్బిలి డియస్పీ శ్రీనివాస రావు, చీపురుపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.శంకర్రావు ఇన్చార్జి సబ్ ఇన్స్పెక్టర్ బి.లోకేశ్వర రావు లు బుదరాయవలస పోలీస్ స్టేషన్లో బుదవారం 4 గంటల సమయంలో ప్రెస్ మీట్ లో వివరాలును వెల్లడించారు. వారు అందిం చిన వివరాలు ఇలా ఉన్నాయి. సిగిలి. వెంకటేష్(29) రంగప్ప వలస, జరజాన. శ్రీరామ్(23) పెరుమాలి, పీడిక. చిన్నారా వు(24) పాచిపెంట మండలం ఏసువురం, ఒప్పింటి. నాగరాజు(20) జమ్ము గ్రామం రాజాం, వలిరెడ్డి సత్యనారాయణ (22) వీరితో పాటు ఒక మైనర్ కూడా గంజాయి తరలింపులో ఉన్నారని వెల్లడించారు. వీరిపై మధ్యా హ్నం 12.40 ఇన్చార్జి ఎస్సై లోకేశ్వర రావు కేసు నమోదు చేసి రిమాండు కు తరలించారు. అనంతరం బొబ్బిలి డియస్పీ శ్రీనివాసరావు విలేకర్లు తో మాట్లాతూ, ఎస్సై లోకేశ్వర రావును, వారి సిబ్బందిని అభినందించారు. ఎస్సై లోకేశ్వర రావుకు, సిబ్బందికి జిల్లా ఎస్పీ వారి నుండి తగిన పారితోషికం అందుతుందన్నారు. ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలు కు పాల్పడిన వ్యక్తులు కనబడితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. అలా ఇచ్చినట్లయితే వారికి కౌన్సిలింగ్ సెంటరుకు పంపిస్తామని అన్నారు.

అల్తీ, శోభ పంచాయతీల అంతర్గత సమావేశం

కొత్తూరు, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్:

మండల కేంద్రంగా పనిచేస్తున్న వెలుగు స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పాతపట్నం మండలం శోభ, కొత్తూరు మండలం అల్తీ పంచాయతీ సర్పంచ్ లు, వార్డు మెంబర్లు, పంచాయతీ లకు చెందిన ఎంపిక చేసిన మహిళలతో అంతర్గత సమావేశం నిర్వహించారు. పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించే గ్రామ సభలో ఓటు హక్కు కలిగిన ప్రతి వ్యక్తి సభలో పాల్గొనవచ్చు నని రీసోర్స్ పర్సన్ తెలియ జేశారు. ప్రతి మూడు నెలల కొక సారి నిర్వహించే గ్రామసభ లో గ్రామసభ దృష్టి కి తీసుకొని వెళ్ళాల్సి వచ్చునన్నారు. గ్రామ సభ ప్రతీ మూడు నెలల కోకసారి విధిగా ఏర్పాటు చేయాలని రీసోర్స్ పర్సన్ వెల్లడించారు . ఇదిలా ఉండగా పంచాయతీ పరిధిలో ఉన్నవారు 10 మంది నుండి 50 మంది వరకు సంతకాలు చేసి సంభంధిత అధికార్లకు ఇస్తే విధిగా గ్రామసభ నిర్వహించాలని అన్నారు.గ్రామసభలో సహజవనరుల కార్యాచరణ కమిటీ,మానవనరుల వినియోగం,ఉపాధికల్పన, ఆర్థిక వనరుల వినియోగం,పనులు మౌలిక సదు పాయాలు క్షల్పన వంటి ఐదు కమిటీలు రూప కల్పన చేస్తే పంచాయితీ అభివృద్ధి పదంలో నడుస్తుందని అన్నారు.పంచాయతీ లో గల సమస్యలు గుర్తించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంతోష్, ఎసిఓ నాగరాజు, సి సీలు జగన్ ,శంకర్ , మొబలైజర్ చిన్నారావు , కళ్యాణి, తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు భవిత స్కూల్ సాయం

ఆమదాలవలస, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్:

ఆమదాలవలస పట్టణానికి చెందిన భవిత స్కూల్ విజయ వాడ వరద బాధితుల కోసం తమ సహాయాన్ని అందిం చారు. స్కూల్లో చదువుతున్న విద్యార్థుల ంతా కలిసి 30 వేల రూపాయలను సేకరించారు. ఈ నిధులను సీఎం సహాయ నిధికి వరద బాధితుల సహాయం కోసం అందించడం జరుగుతుందని స్కూల్ కరస్పాండెంట్ సువ్వారి మురళీధరరావు, డైరెక్టర్ సువ్వారి సునీత బుధవారం తెలిపారు. స్కూలు విద్యార్థుల సంకల్పానికి మెచ్చుకొని ఎన్నారైలు సైతం తమ విరాళాన్ని అందజేశా రు. అమెరికాలో ఉంటు న్న సువ్వారి శ్రీనివాసరావు, జ్యోతిలక్ష్మి దంపతులు 101 డాలర్లను వరద బాధితుల కోసం అందించారు. ప్రకృతి వైపరీత్యాలు కారణంగా భారీ నష్టాలు జరిగితే ప్రతి ఒక్కరూ తమ సహాయాన్ని ప్రకటించాలని కరస్పాండెంట్ మురళీ ధరరావు తెలిపారు. చిన్నారుల సైతం మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి తమ సేవలను అందజేయడం గొప్ప విషయంగా భావించాలన్నారు. ఈ సహాయ ం అందజేసిన విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆపద సమయం లో ఒకరికి ఒకరు చేయూతను అందించు కోవాలని సూచించారు. ఈ విరాళాల సేకరణ వలన విద్యార్థులకు మానవతా విలువపై అవగాహన పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇంగ్లీష్ ఉపాధ్యాయులు పార్వతీశంకి గన సన్మానం

లక్కవరపుకోట, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్:

మండలము లోని కొట్యాడ ఉన్నత పాటశాలలో బుధవారం జరిగిన స్కూల్ కాంప్లెక్స్ కార్యక్రమము లో పాల్గొన్న గొలజాము జడ్పీ హై స్కూల్ ఇంగ్లీష్ ఉపాధ్యాయులు గా పని చేస్తున్న పీ పార్వతీశంను స్కూల్ కాంప్లెక్స్ ఛైర్మెన్ ఎచ్ ఎం పద్మావతి ఆధ్వర్యములో ఘనంగా సన్మానించారు వచ్చే నెలలో రిటైర్ కాబోతున్న పార్వతీశం మాస్టర్ విద్యార్థులకు ఇంగ్లీష్ నేర్పడము లో చేసిన అశేష కృషిని గుర్తించి ఆయన సేవలకు గుర్తింపుగా ఈ సన్మానం చేసినట్లు ఎచ్ ఎం పద్మావతి తెలిపారు ఎందరో విద్యార్థులకు ఇంగ్లీష్ నేర్పించి ఎన్నో ఏళ్లుగా ఉపాధ్యాయ వృత్తి లో రాణించి మంచి పేరు తెచ్చుకున్న గొప్ప వ్యక్తి వచ్చే నెలలో రిటైర్ కావడము విద్యార్థులకు తీరని లోటు గా ఆమె పేర్కొన్నారు ఈ కార్యక్రమం లో వేపాడ ఎల్ కోట ఆంగ్ల వుపాధ్యాయులు గుమ్మడి సినివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మాజీ కేంద్రమంత్రిని కలిసిన సహారా బాధితులు

శ్రీకాకుళం, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్:

సహారా ఇండియా బాదితుల సంఘం వారు మాజీ కేంద్ర మంత్రి డా కిల్లి కృపారాణి నీ టెక్కలి కార్యాలయంలో కలిసి వారి సమస్యల పై మెమొరాండం సమర్పించారు. వారు గత కొన్నేళ్లు గా పడుతున్న సమస్యలను కాంగ్రెస్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ద్వారా తమకు న్యాయం జరిగేలా కృషి చేయాలని వారు కోరారు. ఈ అంశం పై రాహుల్ గాంధీ గారి ద్వారా పరిష్కారం జరిగేలా కృషి చేస్తానని తెలిపారు మాజీ కేంద్ర మంత్రి తెలియజేశారు. కార్యక్రమంలో డా.కిల్లి రామ్మోహనరావు, టి .బి. జె గుప్త,సహరా బాధిత కమిటి అధ్యక్షులు బైపల్లి.సత్యరాజ్ ,అధ్యక్షులు బోయిన .సత్యనారాయణ, సెక్రటరీ మాధవరావు,వర ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి జూడో పోటీలు

రామభద్రపురం, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్:

కొట్టక్కిగ్రామంలో జిల్లా జూడో అసోసిసిన్ సెక్రటరీ ఫిజికల్ డైరెక్టర్ బొత్స రత్న కిషోర్ ఆధ్వర్యంలో జిల్లా జూడో పోటీలు నిర్వహించడం జరిగింది ఏ ఎస్ ఎన్ ఫంక్షన్ హాల్ లో అండర్ 14 ,అండర్ 17, అండర్ 19, విభాగాలుగా సుమారుగా 20 పాఠశాల నుండి 200 పైగా విద్యార్థులు పాల్గొన్నారు ఇందులో అండర్ 14 విజేతలను మాత్రమే ఈనెల 22, 23 తేదీలలో తిరుపతి రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారు .ఈ జిల్లాలోని అండర్ 14 కు ఏడుగురు విద్యార్థులు సెలెక్ట్ అయ్యారు. అందుకు ముఖ్య అతిథులుగా జిల్లా పిడి పి ఈ టి అసోసియేషన్ ప్రెసిడెంట్ నల్ల వెంకట నాయుడు రామభద్రపురం మండలం జడ్పిటిసి అధ్యక్షురాలు అప్పికొండ సరస్వతి, మండల విద్యాశాఖ అధికారి ఆమిటి తిరుమల ప్రసాద్.కొట్టక్కి పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ రావాడ భాస్కర రావు వి అప్పలనాయుడు, ఏ. బి. సి. నాయుడు రామభద్రపురం పిఈటి వెంకట్ , మోడల్ స్కూల్ పీ డి లు, కేజీబీవీ పి ఈ టి టీచర్స్ తో పాటుగా రిఫ్రిల్ గా నాగేరేసు, నాగేంద్ర, యమునా, మాలతి వ్యవహరించారు.

స్కూల్ గేమ్స్, గ్రిగ్స్ ఆటల పోటీలలో

శ్రీ జ్ఞాన జ్యోతి విద్యార్థుల ప్రతిభ

నరసన్నపేట, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్:

నరసన్నపేట మండలం ఉర్లాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి బాల బాలికల స్కూల్ గేమ్స్, గ్రిగ్స్ ఆటల పోటీలలో శ్రీ జ్ఞాన జ్యోతి పాఠశాల విద్యార్థులు కబడ్డీ బాలుర విభాగంలో మండల స్థాయి ప్రధాన స్థానాన్ని సంపాదించారు . బుధవారం జరిగిన ఈ పోటీలలో నరసన్నపేట మండలంలోని పలు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. తమ విద్యార్థులు మండల స్థాయిలో చూపిన ప్రతిభకు శ్రీ జ్ఞాన జ్యోతి యాజమాన్య సభ్యులు బోర రామారావు, వెలమల భాస్కరరావు, తర్ర సత్యనారాయణ, పాగోటి లక్ష్మి విద్యార్థులను వ్యాయామ ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు పల్లి రాజు, లబ్బ కిరణ్ పాల్గొన్నారు

టెక్కలి డిపోలో స్వచ్ఛతా హి సేవ కార్యక్రమం

టెక్కలి, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్:

రవాణా శాఖ టెక్కలి డిపోలో బుధవారం అసిస్టెంట్ మేనేజర్ బి.యస్.యన్ మూర్తి పరిసరాలు పరిశుభ్రతపై కార్మికులకు అవగాహన కల్పించారు. అనంతరం కాంప్లెక్స్ ఆవరణ లోని మొక్కలను తొలగించే కార్యక్రమం చేపట్టారు. గాంధీ జయంతి వరకు చేపట్టే ఈ కార్యక్రమం ప్రయాణికులకు కూడా అవగాహన కల్పిస్తూ ఆర్టీసీ కాంప్లెక్స్, గ్యారేజ్ ఆవరణలను ఉద్యోగులతో కలిపి పరిశుద్ధ కార్య క్రమాలను చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మెకానికల్ ఇంచార్జ్ ఎం రామారావు, సెక్యూరిటీ బ్రాంచ్ ఇంచార్జ్ శ్రీధర్, అసోసియేషన్ నాయకులు జి యన్ భూషణం, ఎస్ ఆర్ కుమార్, మురళి, బి మన్మధరావు, రమణ తదితరులు పాల్గొన్నారు.

బలమైన ప్రజా ఉద్యమాల నిర్మాణానికి పిలుపు

అరకులోయ, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్:

రాజ్యసభ మాజీ సభ్యుడు, సిపిఎం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరిను యువత ఆదర్శంగా తీసుకొని బలమైన ప్రజా ఉద్యమాలను నిర్మించాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు కిల్లో.సురేంద్ర, అల్లూరి సీతారామరాజు జిల్లా సిపిఎం పార్టీ ప్రధాన కార్యదర్శి పాచిపెంట.అప్పలనర్స పిలుపునిచ్చారు. అరకులోయ మండల కేంద్రంలో గల అక్షయ్ ఇన్ ఫంక్షన్ హాలులో పోరాట యోధుడు సీతారాం ఏచూరి సంతాప సభను బుధవారం ఘనంగా నిర్వహించారు.కామ్రేడ్ సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి రెండు నిమిషాలు మౌనం పాటించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండలశాఖ కార్యదర్శి కిండంగి.రామారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో కిల్లో.సురేంద్ర, పాచిపెంట.అప్పలనర్స మాట్లాడుతూ సీతారాం ఏచూరి ఆశయాలను యువత కొనసాగించాలన్నారు.తమ పార్టీ మహానేత మరణాన్ని కేవలం ఒక వ్యక్తి మరణంగా చూడలేమని వారు పేర్కొన్నారు. దేశ ప్రజల కోసం, రాజ్యాంగం, ప్రజాస్వామ్య రక్షణకు ఎనలేని కృషి చేశారని, దేశంలో లౌకికవాదం బలపడాలని మతోన్మాదం పై నిరంతరం పోరాటం చేసిన గొప్ప పార్లమెంటరీ నేతగా ఆయన అందరి మన్ననలు పొందారన్నారు. ఆదివాసుల సంక్షేమం కోసం విధాన పత్రం రూపొందించడంలో సీతారాం ఏచూరి కీలకపాత్ర పోషించినట్టు వారు తెలిపారు. 2000 సంవత్సరంలో జార?ండ్ లోని జాతీయ కన్వెన్షన్ లో విధాన పత్రం రూపకల్పన జరిగినట్టు సురేంద్ర,అప్పలనర్స చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ కార్యదర్శి వర్గ సభ్యుడు వి. ఉమామహేశ్వర రావు, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు దీసరి.గంగరాజు,పొద్దు.బాలదేవ్, హెష్ పడల్, పోతురాజు, కొండలరావు, గెమ్మెలి చినబాబు,మగ్గన్న, హరి తదితరులు పాల్గొన్నారు.

స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జారీ చేసిన నోటీసు అమలు చేయాలి

పెదబయలు, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్

మండల కేంద్రంలో క్రమ నిర్మాణం కూల్చివేత కోసం పాడేరు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జాయిచేసిన నోటీసు వెంటనే అమలు చేయాలని జేఏసీ నాయకులు వెచ్చంగి కొండయ్య ,బొండా సన్నీ బాబు, కిమాంకారిబోంజుబాబు, బొండా గంగాధరం పలువురు డిమాండ్ చేశారు. బుధవారం పెదబయలు తాసిల్దార్ కార్యాలయం ఎదుట జేఏసీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు గిరిజనేతరుడైన ఎం రాధాకృష్ణ అక్రమ నిర్మాణం పై స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జారీ చేసిన నోటీసు రెవెన్యూ అధికారులు అమలు పరచకుండా జాప్యం చేయడం ఎంతవరకు సమంజసం అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి జారీ చేసిన నోటీసు అమలుపరిచి అక్రమ అక్రమ నిర్మాణం కూల్చివేయాలని డిమాండ్ చేశారు అలాగే గిరిజన హక్కుల చట్టాలను కాపాడాలని భూ బా ధ్లాయింపు 1/70చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో ఆదివాసి వర్తకుల సంక్షేమ సంఘం అధ్యక్ష కార్యదర్శులు పట్టసింగి భాస్కరరావు, గూబరి రాధాకృష్ణ , బొండాసురేష్ కుమార్, బొండ నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ 49వ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి

ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య – ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర మహాసభల కరపత్రం విడుదల

బొబ్బిలి, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్:

ఏఐఎస్ఎఫ్ 49వ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య తెలిపారు.ఈ మేరకు సోమవారం వీధి అడ్వకేట్ ప్రసాదరావు ఇంటి వద్ద మీడియా సమావేశం ఏర్పాటుచేసి ఏఐఎస్ఎఫ్ 49వ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మహాసభల కరపత్రాలు విడుదల చేశారు.ఈ సందర్భంగా జి. ఈశ్వరయ్య మాట్లాడుతూ విద్యలనగరం గా పేరుగాంచిన విజయనగరం లో స్వతంత్ర సంగ్రామం లో ఉజ్వల చరిత్ర కలిగిన ఏఐఎస్ఎఫ్ 49వ రాష్ట్ర మహాసభలు నవంబర్ 27 నుంచి 30 వరకు జరుపుకోవడం విశేషం అన్నారు. విద్య అనేది మనిషి యొక్క జ్ఞానాన్ని పెంపొందించి సమాజంలో అసమానతలకు, అన్యాయాలను, దోపిడీలను, ఎదిరించడంతో పాటు సామాజిక రుగ్మతల పై పోరాడడం ద్వారా ఒక నూతన సమాజాన్ని ఆవిష్కరించేందుకు కృషి చేయాలని ఏఐఎస్ఎఫ్ ప్రజాస్వామిక దేశంలో అందరికీ విద్యా ,వైద్యం,ఉపాధి అవకాశాలు కల్పించాలని పోరాటం చేస్తుందని చెప్పారు. విజయనగరం జిల్లాలో మహాకవి గురజాడ, శ్రీశ్రీ నారాయణ బాబు, చాసో, వంటి సాహిత్య వేత్తలు కు నిలయ మైనటువంటి విజయనగరంలో మహాసభలు నిర్వహించడం ద్వారా వారి స్ఫూర్తితో ముందుకు పోవాలని సూచించారు. నవంబర్ 27న జరిగే బహిరంగ సభ విద్యార్థులు ప్రదర్శన భారీ ఎత్తున జరుగుతుందని ఈ బహిరంగ సభకు ఏఐఎస్ఎఫ్ ఆల్ ఇండియా నాయకత్వం పాల్గొంటుందని విద్యార్థులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. దేశంలో రాష్ట్రంలో విద్యా వ్యతిరేక విధానాల పైన పోరాటం చేస్తున్న ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని దేశ చరిత్రలోనే అశేష త్యాగాలతో పోరాటంలో పాల్గొన్న విద్యార్థి సంఘం అని నూతన జాతీయ విద్యా విధానం రద్దు చేయాలని , ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో సమస్యలు పరిష్కారం చేయాలని అనేక పోరాటాల్లో ఏఐఎస్ఎఫ్ ముందు ఉందన్నారు. ఈ తరుణంలో విజయనగరంలో జరుగుతున్న 49వ రాష్ట్ర మహాసభలు అనేక తీర్మానాలకు, నూతన నాయకత్వానికి ఉత్తేజం నింపే వేదిక కాబోతుందని మహాసభ జయప్రదంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రవణ, జిల్లా సహాయ కార్యదర్శులు అలమండ ఆనంద్ రావు, బుగత అశోక్ , ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట అప్పన్న, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.నాగభూషణం, ఏఐఎస్ఎఫ్ నాయకులు శ్రావణ్ కుమార్, వికాస్ తదితరులు పాల్గొన్నారు.

సిసి డ్రైన్ నిర్మాణాన

ఐతమ్ విద్యార్థులకు శిక్షణ

టెక్కలి, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్:

టెక్కలి ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజినీరింగ్ కళాశాల ద్వితీయ ఏడాది సివిల్ ఇంజినీరింగ్ విద్యార్థులకు వారం రోజుల పాటు ఎపిఎస్ఎస్డీసీ సిఎంస్ ఎక్సెన్స్ సెంటర్ ద్వారా 'బిల్డింగ్ డ్రాఫ్టింగ్ యూజింగ్ ఆటో కేడ్' అనే అంశంపై శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్టు కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి. నాగేశ్వరరావు బుదవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. అండర్ స్టేండింగ్ ది ఆటోకేడ్ వర్క్ స్పేస్ అండ్ యూజర్ ఇంటర్ఫేస్, యూజింగ్ బేసిక్ డ్రాయింగ్, ఎడిటింగ్, అండ్ వ్యూయింగ్ టూల్స్, ఆర్గనైజింగ్ డ్రాయింగ్ ఆబ్జెక్ట్స్ ఆన్ లేయర్స్, ఇన్సెర్టింగ్ రీయూజబుల్ సింబల్స్, ప్రిపేరింగ్ ఎ లేఔట్ టు బి ప్లాటెడ్ వంటి అంశాల్లో ఎపిఎస్ఎస్ఈసీ ట్రైనర్ దాలి నాయు శిక్షణిచ్చారన్నారు. డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి. నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్. శ్రీనివాసరావు, ఎపిఎస్ఎస్ఎసి-స్పాక్ డాక్టర్ బి.రామారావు, సివిల్ హెచడి డాక్టర్ పి.దిన కర్, డిపార్ట్మెంట్ కో-ఆర్డినేటర్ ఎం. సాయిబాబు తదితరులు పర్యవేక్షించారన్నారు.

ఐతమ్ ఈసీఈ లోగో ఆవిష్కరణ

టెక్కలి, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్:

టెక్కలి ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజినీరింగ్ కళాశాల ఈసిఈ విభాగం విద్యార్థులు నూతనంగా రూపొందించిన లోగోను కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి. వి. నాగేశ్వరరావు బుదవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అత్యంత ప్రతిభ కనపరచి ప్రదమ, ద్వితీయ స్థానాలు పొందిన లోగోలను రూపొందించిన చంద్ర మహంతి మధువర్ష, నడిమింటి శృతి, బోర తేజేశ్వరరావులకు అభినందిస్తూ జ్ఞాపికతో పాటు ప్రశంసా పత్రాలతో సత్కరించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయుటకు ఉద్దేశించిన ఈ లోగో పోటీలో 72 మంది విద్యార్థులు 51 బృందాలుగా పాల్గొని పలు లోగోలను రూపొందించగా వాటిలో రెండింటిని ఉత్తమమైనవిగా ఎంపిక చేశారని డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావు తెలిపారు. విద్యార్థులను అభినందించిన వారిలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, హెచ్డి డాక్టర్ వి. అశోక్ కుమార్, అసిస్టెంట్ హెచ్ఐడి డాక్టర్ ఎం.ఎస్.ఆర్ నాయుడు, కో-ఆర్డినేటర్లుగా వ్యవహరించిన అసిస్టెంట్ ప్రొఫెసర్లు పి. నారాయనరావు, ఇప్పిలి జయలు ఉన్నారు.

వీరబ్రహ్మం గారికి ప్రత్యేక పూజలు

రెండో రోజు గాయత్రీ సహస్ర కుంకుమార్చనలు- అధిక సంఖ్యలో పాల్గొన్న మహిళలు

పూసపాటిరేగ, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్:

మండల కేంద్రమైన పూసపాటిరేగ శ్రీ వీరబ్రహ్మం గారి మఠంలో బ్రహ్మంగారి జయంతోత్సవాలు రెండో రోజు కూడా ఘనంగా జరిగాయి. బ్రహ్మంగారికి పంచామృతాలతో కూడిన అభిషేకాలను నిర్వహించారు. వివిధ రకాల పుష్పాలు, ఫలాలతో వీర బ్రహ్మంగారిని ఆగమ శాస్త్ర పండితులు బ్రహ్మర్షి మణికంఠ శాస్త్రి శాస్త్రోక్తంగా పూజలను నిర్వహించారు. వీర బ్రహ్మంగారు విశ్వంలో జరిగే సృష్టి రహస్యాలు, జీవిత సత్యాలు తెలిపే భవిష్యవాణి ముందే తెలిపిన ఆదర్శ పురుషుడని ఈ సందర్భంగా బ్రహ్మశ్రీ మణికంఠ శాస్త్రి భక్తులకు వివరించారు. అనంతరం సహస్ర గాయత్రీ దేవి కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించగా ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. వీర బ్రహ్మంగారి మఠంలో ఆధ్యాత్మికతను పరిమళవించే విధంగా భజన కార్యక్రమాలను కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ నిర్వాహకులు సత్యనారాయణ, కూర్మారావు, రవికుమార్, ఈశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

ఏపీ మోడల్ స్కూల్‌కు మినరల్ వాటర్ ప్లాంట్, మొక్కలు వితరణ

- ఎస్ అండ్ పి గ్లోబల్, ఐఎన్సి సేవలకు సలాం- ఎంఈఓ: బమ్మిడి మాధవరావు, ఎం.వి.ఆర్ ప్రసాద్ రావు

నరసన్నపేట, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్:

జలుమూరు మండలం, కరవంజ గ్రామంలో ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు గత కొద్ది సంవత్సరాల నుంచి త్రాగునీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నారని తెలుసుకొని, ఎస్ అండ్ పి గ్లోబల్, ఐఎన్సి, సిఎస్ఆర్ ఆక్టివిటీ ద్వారా ఆర్ఓ మినరల్ వాటర్ ప్లాంట్ ను బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు గణేష్ పట్నాయక్ ఆధ్వర్యంలో అందించారని, ఎస్ అండ్ పి గ్లోబల్, ఐఎన్సి సేవలకు సలాం అని, ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంఈఓ ఎం.వి.ఆర్ ప్రసాద్ రావు తెలిపారు. అనంతరం సంస్థ సభ్యులు మాట్లాడుతూ గ్లోబల్ వాలంటీర్ వీక్ లో భాగంగా, యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో సుమారు మూడు లక్షల రూపాయల విలువగల ఆర్ ఓ మినరల్ వాటర్ ప్లాంట్ ను అందించటం ఆనందంగా ఉందన్నారు. అలాగే పాఠశాల ఆహ్లాద వాతావరణం కోసం మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, ఎస్ అండ్ పి గ్లోబల్, ఐఎన్సి ఎన్నో సంవత్సరాల నుంచి ఇలాంటి సేవా కార్యక్రమాల్ని, ప్రపంచంలో ఉన్న తన కంపెనీ శాఖల ద్వారా చేపట్టిందని, ఈ గ్లోబల్ వాలంటరీ వీక్ (సెప్టెంబర్ 15 నుండి 21) ద్వారా సుమారు 200 కార్యక్రమాలు, వివిధ దేశాలలో ఒక మహోన్నతమైన యజ్ఞముగా చేపట్టి, సుమారు 1000 పైగా వాలంటీర్లతో చేస్తుందని కంపెనీ ప్రతినిధులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి.మాధవరావు, వాసుదేవరావు, వినోద్, కంపెనీ ప్రతినిధులు వరప్రసాద్, అశోక్ కుమార్, యోగానంద చారి, శ్రీధర్, లక్ష్మీ కుమారి, వెంకట శివ, జైరాజ్, ప్రజా ప్రతినిధులు యాబాజీ చంద్రశేఖర్, ఉన్న క్రాంతి కుమార్, పెద్దిన చిరంజీవి, కూర్మా రావు,సింహాచలం, జిఎంఆర్ , మల్లేశ్వరరావు, శివ గణేష్, తేజేశ్వరరావు, గ్రామ సర్పంచ్ నేతాజీ, అప్పలనాయుడు, మురళీధర్ రావు, అధ్యాపక, అధ్యాపకేతర బృందం, పంచాయతీ పెద్దలు, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

రెండో రోజు రంగప్ప వలసలో స్వచ్ఛత హి సేవా కార్యక్రమం

అమ్మ పేరున మొక్కలు నాటిన ఎంపీడీవో రామకృష్ణ

తెర్లాం, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్:

స్వచ్ఛత హి సేవా కార్యక్రమం రెండో రోజు రంగప్ప వలసలో నిర్వహించారు .బుధవారం ఆ గ్రామ సర్పంచ్ శ నపతి రాంబాబు ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఎంపీడీవో ఎస్ రామకృష్ణ ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో పురవీధుల గుండా స్వచ్ఛ భారత్ పై ర్యాలీ నిర్వహించి స్వచ్ఛత హే కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించారు. అదేవిధంగా గతంలో ఆ గ్రామ కోనేటి చెరువుగట్టు పైన 400 మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యతను తీసుకున్న సర్పంచ్ రాంబాబు నీ ఎంపీడీవో రామకృష్ణ అభినందించారు . ఈ సందర్భంగా ఎంపీడీవో రామకృష్ణ మాట్లాడుతూ ముమ్ముందు గ్రామంలో ప్రజలకు ఉపయోగపడే మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరపాలని తద్వారా గ్రామ అభివృద్ధి కోసం పాటుపడాలని సర్పంచ్ రాంబాబు నీ కోరారు. అనంతరం ఆ గ్రామ గ్రీన్ అంబాసిడర్లకు రక్త పరీక్షలు గుండె శ్వాసకోశ పలు రకాల వ్యాధులు పై తనిఖీలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వారితోపాటు తో పాటు పంచాయతీ విస్తరణాధికారిణి ఆర్ .నీలిమ పంచాయతీ కార్యదర్శి లక్ష్మి సచివాలయం ఉద్యోగులు ఏ ఏ ఎన్ ఎం లు అంగన్వాడీలు ఆశ వర్కర్లు ద్వాక్రా మహిళలు ఉపాధి మే ట్లు స్కూల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్‌లో నాణ్యత ప్రమాణాలు పరిశీలన

శ్రీకాకుళం, సెప్టెంబరు 18, మేజర్‌న్యూస్:

పేదలకు పట్టెడన్నం అందించి కడుపు నింపలనే ఆలోచనతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించిన అన్నా క్యాంటీన్ ను టిడిపి శ్రీకాకుళం నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు గొండు స్వాతి శంకర్ పరిశీలించారు. బుధవారం ఏడు రోడ్ల కూడలి, పాత బస్టాండ్ చల్లవీధి జంక్షన్లో ఉన్న అన్న క్యాంటీన్ కు చేరుకొని ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించి పేదలకు స్వయంగా అందజేశారు. ఆహార పదార్థాల నాణ్యత పై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె పేదలతో మాట్లాడుతూ రాష్ట్రంలో, సంక్షేమ అభివృద్ధి పాలన సాగుతోందని పేదల ముఖాల్లో ఆనందం కనిపిస్తుందని అన్నారు. గత రాక్షస ప్రభుత్వ పాలనలో ప్రజలు అనేక కష్టాలు పడ్డారని విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి మానస పుత్రిక అయిన అన్న క్యాంటీన్ ప్రతిరోజు పేదల ఆకలి తీరుస్తూ ఉందని చెప్పారు. ఇలాంటి బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహించాలంటే మానవత్వం కలిగిన మనుషులకే సాధ్యమని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు కమిషనర్ ప్రసాద్, టిడిపి నాయకులు రెడ్డి గిరిజ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

నీట్ పీజీ ఫలితాల్లో అపూర్వకు ఉత్తమ ర్యాంక్

-అభినందనలు తెలిపిన బంధువులు

ఆమదాలవలస రూరల్, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్:

నీట్ ఫలితాలు ఇటీవల విడుదల కావడంతో, ఈ ఫలితాల్లో అపూర్వ కు ఉత్తమ ర్యాంకు వచ్చింది. నీట్ పీజీ ఫలితాల్లో ఆల్ ఇండియా స్థాయిలో 7253 వ ర్యాంకు, స్టేట్లో 360వ ర్యాంకు, ఓబీసీ కోటాలో 121వ ర్యాంకు, పర్సంటేజీ 96.69 శాతంతో ఉత్తమ ఫలితాలను సాధించడంతో బంధువులు, తోటి స్నేహితులు అభినందనలు తెలియజేశారు. అపూర్వ తండ్రి సూర్యనా రాయణ రాజు విశాఖపట్నంలో ఫిషరీస్ విభాగంలో శాస్త్రవేత్తగా పనిచేస్తున్నారు. తల్లి చాపర మంజులత విశాఖపట్నంలో గల ఆంధ్ర యూనివర్సిటీలో హెచ్ ఓ డి జంతుశాస్త్ర విభాగంలో ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ ఉత్తమ ర్యాంకు సాధించిన అపూర్వకు మేనమామ చాపర సుధాకర్ డాక్టర్, మేనత్త, ఆమదాలవలస జూనియర్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షురాలు కణితి విజయలక్ష్మి భాయ్ శుభాకాంక్షలు తెలియజేశారు.

రైతు రుణాలు రద్దు చేయాలి

రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మద్దిల రమణ

శృంగవరపుకోట, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్:

సుమారు రెండు లక్షల వరకు రైతు రుణాలను రద్దు చేయాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మద్దిల రమణ ప్రభు త్వాన్ని డిమాం డ్ చేశారు. రైతుల సమస్యలను పరిష్కరించాలంటూ బుధవారం మండలంలోని మూల బొడ్డవర గ్రామ విలేజ్ రెవెన్యూ అధికారి సోమరాజుకు వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. అన్నదాత పెట్టుబడి సాయం రూ.20,000 వెంటనే ఇవ్వాలని, 2023 ఖరీఫ్, రబీ సీజన్ లలో కరువు, తుఫాన్ లతో నష్టపోయిన పంటలకు బీమా పరిహారం సమగ్ర ఉచిత పంటల బీమా అమలు చేయాలని, రూ.2.00 లక్షల వరకు రైతుల రుణాలు రద్దు చేయాలని వ్యవసాయ మోటర్లకు మీటర్లు వద్దు,. ఓ 22 రద్దు చేయాలని, భూ యజమాని సంతకంతో నిమిత్తం లేకుండా వాస్తవ సాగుదారులైన రౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి. అన్ని రకాల రైతు సంక్షేమ పథకాలు అమలు చేయాలని, జిల్లాలో ఉన్న సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించి పూర్తి చేయా లని డిమాండ్ చేస్తూ వినతి పత్రాన్ని అందించామని అన్నారు ఈ కార్యక్రమంలో మూల పడ్డవర సచివాలయ పరిధిలో గల గ్రామాల రైతులు పాల్గొన్నారు.

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర ఉదారత

పంకాలు, ట్యూబ్ లైట్స్ వితరణ

పార్వతీపురం, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్:

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, పార్వతీపురం బ్రాంచ్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సి ఎస్ ఆర్) కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ పిలుపు మేరకు స్థానిక ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ ప్రీ మెట్రిక్ బాలికల వసతిగృహానికి 17,800 విలువచేసే 10 పంకాలు, 20 ట్యూబ్ లైట్లు అందజేశారు. జిల్లా షెడ్యూల్డ్ కులముల సంక్షేమము, సాధికారత అధికారి మహమ్మద్ గయాజుద్దీన్ మాట్లాడుతూ సి.ఎస్ ఆర్ నిధుల ద్వారా పంకాలు, లైట్లు అందజేసిన మహారాష్ట్ర బ్యాంకు మరియు జిల్లా యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంకు మేనేజర్ జె వి ఎల్ ఎన్ మూర్తి, అసోసియేట్ లీడ్ బ్యాంకు అధికారి కె. మౌనిక,మహారాష్ట్ర బ్యాంకు మేనేజర్ ఎ గణేష్, అసిస్టెంట్ బ్యాంకు మేనేజర్ వెంకటరావు, క్యాషియర్ అనిల్ నాయక్,సహాయ సాంఘిక సంక్షేమ అధికారి పి రాణి, వసతిగృహ సంక్షేమ అధికారి కురుమమ్మ, విద్యార్థులు, తదితరులు పాల్గున్నారు.

మెట్టూరు బిట్ 1లో పారిశుధ్య పనులు చేపట్టండి

కొత్తూరు, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్:

మండలంలో బిట్ 1పంచాయితీ పారిశుధ్యపనులు చేపట్టి జ్వరాలు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని వైసీపీ జిల్లా కార్యదర్శి బూర్లె శ్రీనివాసరావు యం పి డి ఓ కు పిర్యాదు చేశారు.గ్రామంలో విపరీ తంగా ప్రజలు జ్వరాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని శ్రీనివాసరావు అధికారుల దృష్టి తీసుకొని వెళ్లారు. రోడ్ నెంబర్ 2,3,6 లో కల్వర్ట్ లు నిర్మాణం కోసం బిల్లులు డ్రాచేసి ఇంతవరకు పనులు చేపట్టలేదని దీనిపై దర్యాప్తు జరిపి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.పిర్యాదు కాఫీని ఇ ఓ పి ఆర్ డి ప్రశాదారావుకు అందజేసినట్లు శ్రీనివాసరావు వెల్లడించారు.

నూతన రిజిస్ట్రార్‌గా

బాధ్యతలు స్వీకరించిన ఆచార్య అమరేంద్ర కుమార్

శ్రీకాకుళం, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్:

బుధవారం రాజీవ్ గాంధీ యూనివర్సిటీ నూతన రిజిస్ట్రార్ గా బాధ్యతలు స్వీకరించిన ఆచార్య అమరేంద్ర కుమార్ ను అభినందించిన ఆర్జియుకేటి డైరెక్టర్ బాలాజీ, పరిపాలన అధికారి ముని రామకృష్ణ, డీన్ మోహన్ కృష్ణ చౌదరి, ప్రొఫెసర్ అమరేంద్ర కుమార్ ఇంకా ఉన్నతస్థాయి పదవులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్యాంపస్-2 ఇంచార్జీసాగర్, ఫైనాన్స్ ఆఫీసర్ మోహనరావు, క్యాంపస్-3 ఇంచార్జీ సతీష్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది సాదరంగా ఆహ్వానం పలికారు.

ప్రారంభమైన మండల స్థాయి క్రీడా పోటీలు

పూసపాటిరేగ, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్:

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించి తలపెట్టిన క్రీడా పోటీలు మండలంలోని వెంపడం జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ క్రీడా పోటీలను స్థానిక సర్పంచ్ పిన్నింటి కుమారు లాంచనంగా ప్రారంభించారు. ఈ పోటీలకు 16 పాఠశాల నుంచి విద్యార్థుల హాజరయ్యారు. మొదటి రోజున అథ్లెటిక్స్ తో పాటు యోగ పోటీలు నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ పోటీలను మండల స్థాయిలో నిర్వహించగా కనీసం ఎంపీడీవో గాని తాసిల్దారు మండల శాఖ అధికారులు కానీ హాజరు కాకపోవడం గమనార్హం. అదేవిధంగా మండల ప్రజా ప్రతినిధులు కూడా హాజరు కావాల్సింది ఉండగా వారు కూడా క్రీడా ఉత్సవాలకు దూరం కావడంతో కార్యక్రమం వెలవల పోయింది. దీనితో మొదటి రోజున అథ్లెటిక్స్ పోటీలతోపాటు యోగా వంటి క్రీడలు వ్యాయామ ఉపాధ్యాయులు నిర్వహించి మమ అనిపించారు.

బ్రెయిన్ ఇంజురీ బాధితునికి ఆర్థిక సాయం

- మనసున్న దాతలు ఈ కుటుంబాన్ని ఆదుకోవాలి

నరసన్నపేట, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్:

సింగుపురం గ్రామానికి చెందిన దాసరి వినయ్ కుమార్‌కు ఇటీవలే జాతీయ రహదారి కోమర్తి జంక్షన్ వద్ద లారీ డీకొనీ తలకి గాయమైంది. ప్రస్తుతం శ్రీకాకుళం కిమ్స్ వైద్యశాల ఐసియులో చికిత్స పొందుతున్నారని, పరీక్షించిన వైద్యులు తలకు బలమైన గాయం తగిలిందని సుమారు మూడు నుండి నాలుగు లక్షల వరకు ఖర్చు అవుతుందని తెలిపారు. ఈ చికిత్సకు ఆరోగ్యశ్రీ వర్తించదని,తండ్రి కూడా చనిపోయారని, వీరి కుటుంబ ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే కావటంతో వినయ్ తల్లి, గ్రామస్థుల సహకారంతో సిక్కోలు స్వచ్ఛంద సేవ సమితిని సంప్రదించగా, స్పందించిన సంస్థ సభ్యులు మిత్రులు, దాతలు అందించిన సహకారంతో బుధవారం కిమ్స్ వైద్యశాలకు వెళ్లి 17 వేల రూపాయల ఆర్థికసాయాన్ని అందించారు. సభ్యులు మాట్లాడుతూ మనసున్న దాతలు వినయ్ కుటుంబానికి అండగా నిలవాలని, ఇప్పటికే అప్పు చేసి ఒక లక్ష వరకు ఖర్చు పెట్టారని, ఇంతకు మించిన భారం ఆ కుటుంబానికి లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిక్కోలు స్వచ్ఛంద సేవ సమితి సభ్యులు పొడుగు.అవినాష్, బరాటం.చంద్ర శేఖర్, ఉర్లం శివతేజ, కలివరపు సూర్యప్రకాష్, బాధితుని కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. నరసన్నపేట కళింగ వైశ్య సేవ సంఘము, విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు, శ్రీ లక్ష్మీ నరసింహ కోలాటం భజన బృందం సభ్యులు సేకరించిన మొత్తం 21,500 చేసిన సహాయాన్ని బుధవారం కిమ్స్ హాస్పిటల్ కి వెళ్లి దాసరి వినయ్ కుమార్ తల్లి కరుణకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి ధర్మవరపు ఆచారి, నరసన్నపేట ప్రకండ మహిళా ప్రముఖ్ సంతోషి, సుమబాల, దుర్గవాహిని కరీనా, సేవా ప్రముఖ్ ముచ్చేటి సుధాకర్, జిల్లా ఆర్థిక సభ్యులు ఉమా మహేశ్వర రెడ్డి పాల్గొన్నారు.

బోధనను పక్కనపెట్టి క్రీడల్లో పాల్గొని తాను సైతం

పూసపాటిరేగ, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్:

ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ పాఠశాలకు ధీటుగా నిలవాలి. ప్రభుత్వ పాఠశాలలో పిల్లల సంఖ్య పెరగాలంటే ఉపాధ్యాయులు క్రమం తప్పకుండా మేలుకూలతో కూడిన బోధనను అందించాలి. అప్పుడే ప్రభుత్వ పాఠశాలకు తగిన గుర్తింపు వస్తుందన్న దానికి అతిశయోక్తి కాదు. అందుకు భిన్నం పూసపాటిరేగ జడ్పి ఉన్నత పాఠశాల అని చెప్పవచ్చు. ఈ పాఠశాలలో పనిచేస్తున్న జీవ శాస్త్ర ఉపాధ్యాయుడు ఇజ్రోతు శేష సాయి పనిచేస్తున్నారు. కానీ తనకు సంబంధం లేకపోయినా పక్క గ్రామమైన వెంపడం జడ్పి ఉన్నత పాఠశాలలో మండల స్థాయి క్రీడా పోటీలు హాజరై అత్యుత్సాహాన్ని ప్రదర్శించడం అందర్నీ ఆశ్చర్యపరిచింది. ఎందుకంటే తను పనిచేస్తున్న పూసపాటి రాగా జప్పి ఉన్నత పాఠశాలలో విధులకు హాజరైనట్లు దస్త్రాల్లో సంతకాలు పెట్టి ప్రధానోపాధ్యాయుడు బలివాడ శంకర్రావు ను మభ్యపెట్టి మరి క్రీడా పోటీలకు వెళ్లిపోవడం గమనార్హం. ఈ ఉపాధ్యాయుడు పాఠశాలకు సంబంధించిన వార్షికోత్సవాలు, క్రీడా పోటీలు వంటి కార్యక్రమాలు జరిగాయంటే విద్యార్థుల బోధనను పక్కన పెట్టు మరి పాఠశాలలో హాజరు వేసుకొని మరి వెళ్లిపోతుంటారు. ఇప్పటికే పూసపాటిరేగ జడ్పి ఉన్నత పాఠశాల 900 మందిపై పడే విద్యార్థులు ఉండేవారు. కొందరి ఉపాధ్యాయుల పనితీరు ఫలితంగా విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడంతో పాటు పదో తరగతి ఫలితాల్లో కూడా ఆశించే ఫలితాలు కానరావడం లేదన్న ఆరోపణలు విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వినిపిస్తున్నాయి. ఇప్పటికే తుఫాన్ల వల్ల ప్రభుత్వం సెలవులు ఇవ్వడం ఫలితంగా పాఠశాలలో తరగతులు లేని పరిస్థితులు నెలకొనగా, తాజాగా శేష సాయి వంటి ఉపాధ్యాయులు విధులను పక్కనపెట్టి బోధనకు దూరంగా ఉండడం వలన విద్యార్థులు నష్టపోవాల్సి వస్తుందంటూ పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై ప్రధానోపాధ్యాయుడు బలివాడ శంకర్రావు ను సూర్య వివరణ కోరగా పాఠశాలకు వచ్చినట్లు దస్త్రంలో సంతకం పెట్టిన విషయం వాస్తవమైనని కానీ పక్క స్కూలుకు క్రీడలకు వెళ్లిన విషయాన్ని ప్రధానోపాధ్యాయులు శంకర్రావు అంగీకరించారు.

అన్నం పరబ్రహ్మ స్వరూపం

- టిడిపి నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు గొండు స్వాతి శంకర్

- మున్సిపల్ కార్యాలయంలో అన్నదానం

శ్రీకాకుళం, సెప్టెంబరు 18, మేజర్‌న్యూస్:

అన్నం పరబ్రహ్మ స్వరూపం అని టిడిపి నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు గొండు స్వాతి శంకర్ అన్నారు. మండలంలోని మున్సిపల్ కార్యాలయంలో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటుచేసిన వినాయక విగ్రహం వద్ద మంగళవారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో స్వాతి శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆధ్యాత్మిక భావనతో మానసిక శక్తి సిద్ధించడంతో పాటు సేవా దృక్పథం అలబడుతుందన్నారు. వినాయక చవితి నవరాత్రులు ప్రతి ఒక్కరూ భక్తులతో జరుపుకుంటూ లోక రక్షణ కోసం పూజలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. ఆ గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలు ఆయురారోగ్యాలతో కలకాలం వర్ధిల్లాలని కోరుకున్నారు. గ్రామాల్లోని యువత కలిసికట్టుగా ఉంటూ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని సూచించారు. అన్నం పరబ్రహ్మ స్వరూపమని, అన్నదానం చేయడం ద్వారా ఆకలి తీర్చుకున్న భక్తులు ఎంతో సంతృప్తి చెందుతారని తెలిపారు. హిందూ ధర్మంలో ఆకలితో ఉన్న జీవికి ఆహారం ఇవ్వడం కంటే మంచి పూజ లేదని భావిస్తారని చెప్పారు. ఈ అన్నదాన కార్యక్రమంలో సుమారు 2000 మంది గ్రామస్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. కమిషనర్ ప్రసాద్, హెల్త్ ఆఫీసర్ శ్రీధర్, టిడిపి నాయకులు పాండ్రంకి శంకర్, రెడ్డి గిరిజా శంకర్ పాల్గొన్నారు.

పెంట తిరుపతిరావు జనసేనలో చేరిక

ఆయనతోపాటు టిడిపి వీడిన అనుచర వర్గం

పార్వతీపురం, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్:

సాలూరు నియోజకవర్గం మక్కువ మండల పరిధిలో విద్యావేత్తగా, జనాదరణ గల నాయకునిగా, మరింత ముఖ్యంగా తెలుగుదేశం పార్టీలో కీలక రాజకీయ ప్రస్థానం కొనసాగించిన మక్కువ మాజీ ఎంపీపీ ప్రస్తుత ఏ వెంకంపేట సర్పంచ్ పెంట ఉమా తరపు అభ్యర్థి మాజీ సర్పంచ్ పెంట తిరుపతిరావు తెలుగుదేశం పార్టీ వీడి జనసేన తీర్థం పుచ్చుకున్నారు. ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి టి శివశంకర్ ఆధ్వర్యంలో విశాఖపట్నం పార్టీ కార్యాలయంలో బుధవారం ఉదయం తన అనుచర వర్గంతో పార్టీ కండువా కప్పుకొని జనసేన తీర్థం పుచ్చుకున్నట్లు ఆ మేరకు సమాచారాన్ని తెలియజేశారు. ఆయనతోపాటు చేరిన వారిలో ఎంపీటీసీ దొడ్డి సాయిబాబా, కోన మాజీ ఎంపీటీసీ దాకేటి రామకృష్ణ, వెంగళరాయ సాగర్ ఐకట్ట వైస్ చైర్మన్ గుల్లపల్లి సింహాచలం, పాదాభిరామారావు మరి కొంతమంది కార్యకర్తలు జనసేన పార్టీలో చేరినట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్వతిపురం జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆదాడ మోహనరావు ఇతర నాయక